సంపుటి : 18
సంచిక : 154
Vol : 18
Issue : 154

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శుక్రవారం 14 ఆగస్టు 2026
Warangal, Friday 14 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859




## సుప్రీం కోర్టు ఫైర్

మీరు చేస్తారా... మమ్మల్ని చేయమంటారా...?

ప్యాక్ చేసిన ఆహార పదార్థాల లేబులింగ్‌పై పిల్ దాఖలు

కార్పొరేట్ సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్న కేంద్రం

పిల్లల ఆరోగ్యానికి సంబంధించినదని కోర్టు ఆగ్రహం

ఫుడ్ ఐటమ్స్ లేబులింగ్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశాలు


2వ పేజీలో..



## గన్ టు గ్లామర్

- మావోయిజం నుంచి మోడలింగ్
- ఫ్యాషన్ షోలో మెరిసిన బస్తర్ మాజీ మహిళా మావోయిస్టులు..
- సోషల్ మీడియాలో వీడియో వైరల్

**పీపుల్స్‌డైరీ–రాయ్‌పూర్ :** సాధారణంగా మావోయిస్టులు, నక్సలైట్‌లు అనే పదం వినగానే మన మనస్సులో మెదిలే చిత్రం.. చేతిలో తుపాకులు పట్టుకుని, దట్టమైన అడవుల్లో తిరుగుతూ, సమాజానికి దూరంగా జీవించే మనుషులు. కానీ హింసా మార్గాన్ని వీడి.. ఒక్కసారి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు వస్తాయో నిరూపించే ఈ సంఘటన జరిగింది. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో.. ఒకప్పుడు బస్తర్ అడవుల్లో ఆయుధాలు చేత పట్టుకుని తిరిగిన మాజీ మహిళా మావోయిస్టులు,, ఇప్పుడు చేనేత దుస్తులు ధరించి మోడళ్లలా ఫ్యాషన్ ర్యాంప్‌పై నడిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా.. అంతా షాక్ అవుతున్నారు. వీళ్లు మాజీ మావోయిస్టులు కాదు.. సరికొత్త మోడళ్లు అంటూ కామెంట్లు (మిగతా 2లో...)




పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్

## వైద్యం చారెడు... మందులు దోసెడు

| | | |
|---|---|---|
| కొందరు ఆర్ఎంపీల అరాచకం | మెడికల్ షాపులతో కుమ్మక్కు | మందులు, పరీక్షల పేరిట మాయాజాలం |

| | |
|---|---|
| చిన్న జబ్బులకు వేలాది రూపాయల మందులు | చుట్టుపక్కన మెడికల్ దుకాణాల నుంచి కమీషన్లు |

- అదనంగా రక్త, మూత్ర పరీక్షలంటూ జేబులు లూటీ
- రోగుల రక్తాన్ని పీల్చేస్తున్న ఆర్ఎంపీలు, మందుల షాపులు
- కుటుంబ సభ్యులతోనే కొందరు వైద్యం
- లబోదిబోమంటున్న రోగులు
- అనుభవం లేని వైద్యం... గుర్తింపు లేని హాస్పిటల్లు
- ఏకంగా పడక గదులు ఏర్పాటుతో ట్రీట్‌మెంట్...

2వ పేజీలో..

2లో

## తెలంగాణ ముఖంలో మఖానా!

- సాగులో సరికొత్త స్నేహం దిశగా అడుగులు
- తెలంగాణకు మఖానా.. బిహార్‌కు ఆయిల్‌పామ్
- పంటల వైవిధ్యీకరణకు రెండు రాష్ట్రాల సంయుక్త ప్రణాళిక?
- మఖానా సాగుపై తెలంగాణ దృష్టి



## వాహనాల ఫిట్‌నెస్ టెస్ట్‌లో కీలక మార్పు?



- తెలంగాణ రవాణా శాఖ సరికొత్త నిర్ణయం..
- ఇకపై ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ద్వారా పరీక్షలు
- పైపైన జరిగే టెస్ట్‌లకు ఇక్ చెక్...
- అత్యంత ఖచితత్వంతో కూడిన ధ్రువీకరణ
- వాహన్ పోర్టల్‌కు నేరుగా ఫిట్‌నెస్ రిపోర్టులు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో వాహనాల రోడ్డు ఫిట్‌నెస్ పరీక్షల విధానంలో కీలక మార్పు రానుంది. ఇప్పటివరకు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో మాన్యువల్‌గా నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ టెస్టుల స్థానంలో ఇకపై ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు (ఏటీఎస్) అందుబాటులోకి రానున్నాయి. వాహనం రోడ్డుపై నడవడానికి సురక్షితంగా ఉందా లేదా అన్నది ప్రత్యేక సెన్సర్లు, యంత్రాల ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నారు.

రవాణా శాఖ తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా 15 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటి ఏర్పాటుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు రవాణా శాఖ వర్గాలు వెల్లడించాయి. తొలి దశలో ఏర్పాటు చేసే కేంద్రాలను డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ (మిగతా 2లో...)

## తాగుబోతు దొంగ..



- దొంగతనం చేసి... గురకపెట్టి నిద్రపోయి...
- షాక్‌గురైన ఇంటి యజమాని
- హాయిగా నిద్రపోయిన దొంగ వీడియో వైరల్

2లో

2లో

## అవయవాల కోసం ఆర్తనాదం!

- దాతలు తక్కువ... బాధితులు ఎక్కువ
- వెయిటింగ్‌లో విలువైన ప్రాణాలు
- తెలంగాణలో ప్రతీ ఐదుగురిలో ఒకరు మృతి
- అవయవ దానంపై అవగాహన పెరగాలి



# వైద్యం చారెడు... మందులు దోసెడు...

పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్

- కొందరు ఆర్‌ఎంపీల అరాచకం
- మెడికల్ షాపులతో కుమ్మక్కు
- మందులు, పరీక్షల పేరిట మాయాజాలం
- చిన్న జబ్బులకు వేలాది రూపాయల మందులు
- చుట్టుపక్కన మెడికల్ దుకాణాల నుంచి కమీషన్లు
- అదనంగా రక్త, మూత్ర పరీక్షలంటూ జేబులు లూటీ
- రోగుల రక్తాన్ని పీల్చేస్తున్న ఆర్‌ఎంపీలు, మందుల షాపులు
- కుటుంబ సభ్యులతోనే కొందరు వైద్యం
- లబోదిబోమంటున్న రోగులు
- అనుభవం లేని వైద్యం... గుర్తింపు లేని హాస్పిటళ్లు
- ఏకంగా పడక గదులు ఏర్పాటుతో ట్రీట్‌మెంట్...

**చిన్న వ్యాధిని పెద్దదిగా చూపించి... భయాన్ని మందుల బిల్లుగా మార్చేస్తూ... వంద రూపాయల ఫీజే కదా అని వెళితే... వేల రూపాయల మందులతో జేబులు లూటీ... రోగి కన్నీటిలో లాభాలు వెతుకుతూ, అనారోగ్యాన్నే వ్యాపారంగా మలుచుతూ... మెడికల్ షాపులతో కుమ్మక్కై, మందుల పేరుతో మాయచేసి, చీటీలో రాసిన ఔషధాలు అన్నీ, తమ దుకాణంలోనే దొరికేలా చేస్తున్న వైనం ఇది... ఈ మాయజాలంకు తోడు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు అంటూ, అవసరం ఉన్నా లేకున్నా పంపిస్తూ, రోగి బాధను ఆదాయంగా చూసి, దోపిడీకి కొత్త మార్గాలు వేసుకుంటున్నారు... ప్రాణం అంటే దేవుడిచ్చిన వరం... అది దోపిడీ గాళ్ల చేతుల్లో బలి కాకూడదు.**

వరంగల్ నగరంలో కొందరు ఆర్‌ఎంపి వైద్యుల దోపిడీకి అంతు లేకుండా పోయింది. అనేకమంది పేదలు పెద్దాస్పత్రులకు వెళ్లలేక ఫీజు తక్కువే కదా అని ఆర్‌ఎంపీలను నమ్ముకుంటే ఇదే అదనుగా నిలువునా దోచేస్తున్నారు. చిన్న జ్వరం, దగ్గు, జలుబు వచ్చిందంటే దగ్గరలోని ఆర్ ఎంపి వైద్యులను సంప్రదిస్తే రోగులను భయభ్రాంతులకు గురి చేస్తూ రక్త, మూత్ర పరీక్షలంటూ అడ్డగోలు మందులు రాసి తమకు ముందే తెలిసిన మందుల షాపుల వద్దకు పంపిస్తూ అక్కడి నుంచి కమీషన్లు రాబట్టుకుంటున్నారు. ఇక పలుచోట్ల ప్రథమ చికిత్స చేయాల్సిన వైద్యులు ఏకంగా పడక గదులు ఏర్పాటు చేసుకుని వైద్యం నిర్వహిస్తున్నారు. రామన్న పేట, కొత్తవాడ, కాశీబుగ్గ, లేబర్ కాలనీ, రంగసాయిపేట, ఉర్సు కరీమాబాద్, అండర్ రైల్వే గేటు ప్రాంతంలో విచ్చలవిడిగా వైద్యశాలలు ఏర్పాటు చేసుకుని మెడికల్ దందాతో రోగుల రక్తం పీల్చుకు తాగుతున్నారు. ఇక ఏకంగా కొత్తవాడ, పేరకవాడలో పడక గదులు ఏర్పాటు చేసుకుని వైద్యం నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి కనీసం చదువు లేని వారితో మెడికల్ షాపు ఏర్పాటు చేసుకుని విచ్చలవిడి దోపిడీకి పాల్పడుతున్నారు. ఏకంగా ఎంబిబిఎస్, ఎండీ డాక్టర్లను సంప్రదించు వేళలు అంటూ వారి పేరు చెప్పి ఆర్‌ఎంపిలు వైద్య వ్యాపారం చేస్తున్నారు. డాక్టర్ అందుబాటులో లేకుంటే ఎంజీఎం లో ఎమర్జెన్సీ కేసు చూడటానికి వెళ్ళాడని గొప్పలు చెబుతూ రోగులను ఏమారుస్తున్నారు. వైద్యం అయ్యాక ఆర్‌ఎంపి వైద్యులు రాసే మందుల చీటి చుస్తే ఇక ఆ మందులు వారు ఏర్పాటు చేసుకున్న మందుల దుకాణంలో తప్ప ఎక్కడా దొరకవు. బి ఫార్మసీ చేసిన వారికి తప్ప మెడికల్ షాప్ అనుమతి లేదంటున్న రోగులు సరైన చదువు, అర్హత లేని వ్యక్తులు ఎలాంటి మందులు ఇస్తున్నారో అంటూ అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. అండర్ రైల్వే గేటు ప్రాంతంలో పెరకవాడ, కరిమాబాద్, ఎస్ ఆర్ ఆర్ తోట తదితర ప్రాంతాల్లో మెడికల్ షాప్ యజమానులతో కుమ్మక్కై రోగులను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. వైద్య అధికారులు చొరవ తీసుకుని ఇలాంటి వైద్యులను గుర్తింపు లేని మెడికల్ దుకాణాలను నివారించి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ అరాకొరా వైద్యంతో ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న ఆర్‌ఎంపి వైద్యుల పై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఇక రాత్రి అయిందంటే అదే హాస్పిటల్ లో ఏర్పాటు చేసుకున్న గదుల్లో మద్యం సేవిస్తూ మత్తులో తూగుతున్నారని ఆయా ప్రాంతవాసులు బహిరంగంగానే చర్చించుకోవడం కొసమెరుపు.

# తెలంగాణ ముఖంలో మఖానా!

- సాగులో సరికొత్త స్నేహం దిశగా అడుగులు
- తెలంగాణకు మఖానా.. బిహార్‌కు ఆయిల్‌పామ్
- పంటల వైవిధ్యీకరణకు రెండు రాష్ట్రాల సంయుక్త ప్రణాళిక?
- మఖానా సాగుపై తెలంగాణ దృష్టి

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : వ్యవసాయ రంగంలో పరస్పర సహకారం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, పంటల వైవిధ్యీకరణ దిశగా తెలంగాణ, బిహార్ రాష్ట్రాలు చారిత్రాత్మక ముందడుగు వేస్తున్నాయి. తెలంగాణలో విజయవంతంగా విస్తరిస్తున్న ఆయిల్‌పామ్ సాగు విధానాన్ని అధ్యయనం చేసేందుకు బిహార్ ఆసక్తి చూపుతుండగా.. మఖానా సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌లో బిహార్ అనుభవాన్ని తెలుసుకునేందుకు తెలంగాణ ఆసక్తి వ్యక్తం చేసింది. ఈ రెండు రాష్ట్రాల వ్యవసాయ శాఖల మధ్య చోటుచేసుకున్న ఈ పరిణామం నూతన వ్యవసాయ సహకారానికి మార్గం సుగమం చేస్తోంది.

ఈ మేరకు బిహార్ వ్యవసాయ శాఖ మంత్రి విజయ్‌కుమార్ సిన్హా హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఇటీవల సమావేశమయ్యారు. ఈ భేటీలో వ్యవసాయంలో అత్యాధునిక సాంకేతికత వినియోగం, రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలు, కొత్త పంటల సాగు, ప్రాసెసింగ్ పరిశ్రమలు, మార్కెటింగ్ విధానాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, నర్సరీల అభివృద్ధి, పామాయిల్ ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుపై బిహార్ మంత్రి ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. రాష్ట్రంలో 2025--26లో సుమారు 3.1 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరిగి 74 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ పామాయిల్ ఉత్పత్తి అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నమూనాను పరిశీలించేందుకు బిహార్ నుంచి ప్రత్యేక ప్రతినిధి బృందాన్ని పంపనున్నారు.

మరోవైపు బిహార్‌లో విస్తృతంగా సాగయ్యే మఖానా పంటపై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ముడి ఉత్పత్తిగా కాకుండా ప్రాసెసింగ్, బ్రాండింగ్, విలువ జోడింపుతో మార్కెట్ చేయడంపై బిహార్ అనుభవాన్ని అధ్యయనం చేయాలని తెలంగాణ భావిస్తోంది. బిహార్‌లో పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాల కోసం ప్రత్యేక పంట క్లస్టర్లను అభివృద్ధి చేసిన విధానాన్ని ఆ రాష్ట్ర అధికారులు వివరించారు. ఈ పరస్పర సహకారం వల్ల రెండు రాష్ట్రాల రైతులకు కొత్త పంటలు, సాంకేతికతలు, ప్రాసెసింగ్ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. తెలంగాణకు మఖానా వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు మార్గం సుగమం కాగా.. బిహార్‌కు ఆయిల్‌పామ్ వంటి వాణిజ్య పంటను విస్తరించే అవకాశం లభిస్తుంది. ఇరు రాష్ట్రాల శాస్త్రవేత్తలు, రైతుల బృందాల పర్యటనల ద్వారా ఉత్తమ పద్ధతుల మార్పిడి మరింత వేగవంతం కానుంది.

ఇటీవలి కాలంలో ఫూల్ మఖానా సూపర్ ఫుడ్‌గా ప్రచారం పొందింది. ఇందులో ప్రొటీన్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, కాల్షియం, మెగ్నీషియం ఎక్కువగా ఉండటంతోపాటు క్యాలరీలు, కొవ్వు తక్కువగా ఉంటుంది. వీటిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహారం అని చెబుతున్నారు.

# సుప్రీం కోర్టు ఫైర్...

- మీరు చేస్తారా... మమ్మల్ని చేయమంటారా...?
- ఫుడ్ ఐటమ్స్ లేబులింగ్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు ఆదేశాలు
- ప్యాక్ చేసిన ఆహార పదార్థాల లేబులింగ్‌పై పిల్ దాఖలు
- కార్పొరేట్ సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్న కేంద్రం
- పిల్లల ఆరోగ్యానికి సంబంధించిందని కోర్టు ఆగ్రహం



పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : ఆహార పదార్థాల లేబులింగ్ విషయంలో కేంద్రానికి సర్వోన్నత న్యాయస్థానం అల్టిమేటం ఇచ్చింది. అధిక మొత్తంలో చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వులు కలిగిన ప్యాక్ చేసిన ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుళ్లను 'మీరు చేయలేకపోతే.. మేము చేస్తామని' సుప్రీంకోర్టు గురువారం కేంద్ర ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. ఈ విషయంలో కేంద్రం, భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధికారులు ఏమైనా కార్పొరేట్ సంస్థల ఒత్తిడికి లొంగిపోతున్నారా? అని నిలదీసింది.

"ఈ అంశం పౌరులు ముఖ్యంగా ఎదుగుతున్న పిల్లల ఆరోగ్యానికి సంబంధించింది. దీనిపై తీసుకునే నిర్ణయాలు కార్పొరేట్ ఒత్తిళ్లకు ప్రభావితం కాకూడదు" అని జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఆహార పదార్థాల లేబులింగ్ విషయంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా FSSAI తీరును ధర్మాసనం తప్పుపట్టింది. ఆహార రంగ పరిశ్రమ ఈ లేబుళ్లను వ్యతిరేకిస్తోందని FSSAI చేసిన వాదనలను పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

మార్చి 7న జరిగిన FSSAI సమావేశం మినిట్స్‌ను పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావిస్తూ.. అందులో తీసుకున్న నిర్ణయాలు కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్యాకెట్లపై హెచ్చరిక లేబుళ్లను ఆహార పరిశ్రమ వ్యతిరేకిస్తోందని పేర్కొంటూ.. దానికి బదులుగా రోజువారీకి అవసరమైన చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు పరిమాణాన్ని తెలియజేసే పట్టిక రూపంలో ఇవ్వాలని FSSAI ప్రతిపాదించింది.

అయితే, ఎఫ్ఎస్ఎస్ఏఐ తన అఫిడవిట్‌లో కేవలం ఆహార పరిశ్రమ వ్యతిరేకతను మాత్రమే పేర్కొందని, చక్కెర, ఉప్పు, కొవ్వులు ఎక్కువ ఉన్న ఆహారాల వినియోగాన్ని తగ్గించడానికి హెచ్చరిక లేబుళ్లు ఎంత అవసరమో పౌర సమాజం ప్రతినిధులు సమర్పించిన ఆధారాలను పూర్తిగా విస్మరించిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

దీనికి స్పందించిన ధర్మాసనం.. ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదా? అని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ బ్రిజేందర్ చాహర్‌ను సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, తమ ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నాయని పునరుద్ఘాటించింది. బడా కార్పొరేట్ సంస్థల నుంచి ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని, దానికి 'తలొగ్గుతోందని' వ్యాఖ్యానించింది.

# అవయవాల కోసం ఆర్తనాదం

- దాతలు తక్కువ... బాధితులు ఎక్కువ
- వెయిటింగ్‌లో విలువైన ప్రాణాలు
- తెలంగాణలో ప్రతీ ఐదుగురిలో ఒకరు మృతి
- అవయవ దానంపై అవగాహన పెరగాలి



**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** ఒకప్పుడు అన్నదానం మహాదానం అనేవారు.. కానీ ప్రస్తుత సమయంలో అవయవ దానం మహాదానంగా మారింది. ఏదో ఒక అవయవం చెడిపోయి.. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారికి.. ఆ అవయవాన్ని ఎవరైనా చనిపోయిన వారిది దానం చేస్తే.. ఒక ప్రాణం నిలబడుతుందని.. ఎంత చెప్పినా, ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టినా.. అది మాత్రం పూర్తిస్థాయిలో ఆచరణలోకి రావడం లేదు. కావాల్సిన సమయానికి అవయవం అందక.. చనిపోతున్న వారి లెక్కలు చూస్తే గుండె తరుక్కుపోతోంది. తెలంగాణలో అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న రోగుల పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారింది.

రాష్ట్రంలో 2013 నుంచి 2026 వరకు జీవదాన్ కార్యక్రమం కింద అవయవ మార్పిడి కోసం నమోదు చేసుకున్న 19,386 మంది రోగుల్లో కనీసం 4,106 మంది అవయవం కోసం ఎదురుచూస్తూనే మరణించారని లెక్కలు చెబుతున్నాయి. అంటే దాదాపు ప్రతి ఐదుగురు రోగుల్లో ఒకరు అవయవం అందక ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక జీవదాన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం.. ఈ కాలంలో 5,307 మందికి విజయవంతంగా అవయవ మార్పిడి జరిగింది. అయితే మరో 9,413 మంది ప్రస్తుతం వెయిటింగ్ లిస్టులో ఉన్నారు. దీంతో అవయవ దానానికి, మార్పిడి అవసరాలకు మధ్య ఉన్న భారీ అంతరం మరోసారి స్పష్టమవుతోంది.

తెలంగాణలో ఏడాదికి సుమారు 7500-8000 అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నప్పటికీ.. వార్షిక అవయవ దానాల సంఖ్య మాత్రం వెయ్యిలోపే ఉండటం గమనార్హం. 2025లో అత్యధికంగా 763 అవయవ దానాలు నమోదు అయ్యాయి. అవయవం కోసం ఎదురుచూస్తూ మరణించిన వారిలో ప్రధానంగా ఐదు అవయవాల కోసం ఎదురుచూసినవారే ఎక్కువగా ఉన్నారని ఆ లెక్కలు చెబుతున్నాయి. కాలేయం కోసం 2,240 మంది.. కిడ్నీ కోసం 1,537 మంది.. ఊపిరితిత్తులు కోసం 229 మంది.. గుండె కోసం 96 మంది.. ప్యాంక్రియాస్ కోసం 4 మంది ఎదురుచూస్తున్నారు. 2013-2026 మధ్య జీవదాన్ కార్యక్రమానికి 1,724 కిడ్నీలు.. 1,724 కాలేయాలు.. 506 ఊపిరితిత్తులు.. 258 గుండెలు దానంగా అందినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.

# అవయవ దానం ఒక గొప్ప సామాజిక బాధ్యత

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ**




**పీపుల్స్‌డైరీ-హనుమకొండ :** అవయవ దాన దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి-సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఏ.ప్రదీప్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ "మనిషి మరణించిన తరువాత కూడా మరొకరి జీవితంలో వెలుగును నింపగలగడం కంటే గొప్ప మానవతా సేవ మరొకటి ఉండదు అని పేర్కొన్నారు. ఒక వ్యక్తి అవయవ దానం ద్వారా గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, కళ్ల వంటి అవయవాలను అవసరమైన వారికి అందించడం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. న్యాయసేవాధికర సంస్థ కార్యదర్శి-సీనియర్ సివిల్ జడ్జి ఎ. ప్రదీప్ మాట్లాడుతూ "న్యాయ సేవా సంస్థల పరంగా కూడా ప్రజలకు వారి చట్టపరమైన హక్కులు, అవయవ దానానికి సంబంధించిన విధానాలు మరియు కుటుంబ సభ్యుల పాత్ర గురించి అవగాహన కల్పించే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రజా సమూహాల్లో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు అని దీనికి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని కోరారు.

ఇంకా ఈ సమావేశంలో వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.హెచ్.ఉపేందర్, కే.ఎం.సి. ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, రీజనల్ ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్, యం.జి.యం.హాస్పిటల్ ఆర్.యం.ఓ. డాక్టర్ సనత్ రోషన్, రిటైర్డు హెడ్ మాస్టర్ మరియు అవయవ దాన అసోసియేషన్ ప్రెసిడెంట్ కోన్.మల్లారెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా లఘు చిత్రాలను ప్రదర్శింపజేసి సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, డాక్టర్లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# గన్ టు గ్లామర్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. అడవి బాట వీడి సాధారణ పౌరులుగా మారిన మహిళలు.. రకరకాల సంప్రదాయ చేనేత వస్త్రాలను ధరించి ఎంతో ఆత్మవిశ్వాసంతో ర్యాంప్‌పై నడిచారు. అభద్రత, ఘర్షణలతో కూడిన గతాన్ని వదిలి.. ఎంతో హుందాగా వేదికపై నడుస్తున్న వారిని చూసి సభలోని ప్రేక్షకులంతా మంత్రముగ్ధులయ్యారు. వారి నూతన జీవితానికి సగౌరవంగా స్వాగతం పలుకుతూ సభలోని వారంతా చప్పట్లు కొట్టారు.

**సోషల్ మీడియాలో వైరల్.. నెటిజన్ల ప్రశంసల జల్లు**

ముఖ్యంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అయింది. కొన్నేళ్ల క్రితం వరకు ఇలాంటి మార్పును కనీసం తాము కలలో కూడా ఊహించలేదని చెబుతున్నారు. "ఇది నమ్మశక్యం కాని దృశ్యం. కొన్నేళ్ల క్రితం ఇలా జరుగుతుందని ఎవరూ ఊహించి ఉండరు. నిజమైన సాధికారత అంటే ఇదే" అని ఓ నెటిజన్ వేదికగా కామెంట్ చేశారు. "వీరు ఒకప్పటి మావోయిస్టులు అంటే నమ్మలేకపోతున్నాం. వీరికి వెనుక ఉండి సహకరించిన అందరికీ అభినందనలు. ఇలాంటి స్ఫూర్తిదాయక కథనాలకు మరింత ప్రాచుర్యం కల్పించాలి" అని మరొకరు పేర్కొన్నారు.

తీవ్రవాదం నుంచి ఫ్యాషన్ ర్యాంప్ వరకు సాగిన వారి ప్రయాణాన్ని అత్యంత అద్భుతమైన పరివర్తనగా నెటిజన్లు అభివర్ణిస్తున్నారు. అయితే లొంగిపోయిన మావోయిస్టులు కేవలం ఈ ర్యాంప్ వాక్‌కు మాత్రమే పరిమితం కాలేదు. ఇందులో చాలా మంది.. ప్రస్తుతం వివిధ సంస్థల్లో పనిచేస్తూ, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతూ తమ భవిష్యత్తును పునర్నిర్మించుకుంటున్నారు. ఒకప్పుడు తమకు అందుబాటులో లేని సరికొత్త అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో స్థిరపడుతున్నారు. హాయిగా జీవిస్తున్నారు.

# వాహనాల ఫిట్‌నెస్ టెస్ట్‌లో కీలక మార్పు?

(మొదటి పేజీ తరువాయి)

ఆఫీసర్ కార్యాలయాల పరిధిలో రెండు క్లస్టర్లుగా ఏర్పాటు చేయనున్నారు. అనంతరం ఈ నెట్‌వర్క్‌ను మొత్తం 37 ప్రతిపాదిత ప్రాంతాలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఏటీఎస్‌లో వాహనాన్ని ప్రత్యేక సెన్సర్లతో కూడిన పరికరాలపై నడిపిస్తారు. ఈ ప్రక్రియలో బ్రేకులు ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయి, ఇంజిన్ పనితీరు ఎలా ఉంది, వాహనం నుంచి వెలువడుతున్న కాలుష్య ఉద్గారాలు నిర్ణీత ప్రమాణాల్లో ఉన్నాయా వంటి అంశాలను ఆటోమేటిక్‌గా పరీక్షిస్తారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ఇతర సాంకేతిక ప్రమాణాలను కూడా యంత్రాల ద్వారా పరిశీలిస్తారు. భారీ, మధ్యతరహా వాహనాలతో పాటు లైట్ మోటార్ వెహికల్స్ కూడా ఏటీఎస్ పరిధిలోకి రానున్నాయి. ట్రక్కులు, బస్సులు వంటి హెవీ, మీడియం వాహనాలతో పాటు కార్లు, జీపులు తదితర తేలికపాటి వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించనున్నారు. దీంతో వాహన రకం ఆధారంగా అవసరమైన సాంకేతిక ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు మాన్యువల్‌గా జరుగుతున్నాయి. ఈ విధానంలో కొన్నిసార్లు వాహనాన్ని పూర్తిస్థాయిలో సాంకేతికంగా పరిశీలించకుండానే పైపైనే చూసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాహనం నిజంగా రోడ్డు ప్రయాణానికి సురక్షితమైనదేనా అన్న అంశంపై మరింత కచ్చితమైన అంచనా అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫిట్‌నెస్ పరీక్షలను ఆటోమెటిక్ చేయం ద్వారా పారదర్శకతను పెంచాలని రవాణా శాఖ భావిస్తోంది. ఏటీఎస్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు నేరుగా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖకు చెందిన వాహన్ పోర్టల్‌లో అప్‌లోడ్ అవుతాయి. దీంతో పరీక్షల రికార్డులు డిజిటల్‌గా నమోదవుతాయి. వాహనం ఫిట్‌నెస్‌కు సంబంధించిన సమాచారాన్ని భవిష్యత్‌లో సులభంగా పరిశీలించే అవకాశం ఉంటుంది.

# తాగుబోతు దొంగ...

- దొంగతనం చేసి... గురుకపెట్టి నిద్రపోయి...
- షాక్‌గురైన ఇంటి యజమాని
- హాయిగా నిద్రపోయిన దొంగ వీడియో వైరల్

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో దోపిడీ ఘటనలు నిత్యం వెలుగు చూస్తూనే ఉంటాయి. పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినా.. నగరం వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పరచినా.. దొంగతనాలు మాత్రం ఆగడం లేదు. నగరంలోని అనేక ప్రాంతాల్లో నిత్యం దోపిడీ ఘటనలు నమోదవుతూనే ఉన్నాయి. అయితే తాజాగా హైదరాబాద్ లోని పాతబస్తీలో ఓ విచిత్రమైన దోపిడీ ఘటన జరిగింది. ఏ దొంగ అయినా చోరీ జరిగిన ప్రాంతం నుంచి దూరంగా పారిపోతాడు. కానీ ఈ దొంగ మాత్రం చోరీ చేసి ఆ ఇంట్లోనే గురక పెట్టి నిద్రపోయాడు. హైదరాబాద్ పాతబస్తీలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

హైదరాబాద్ లోని వాడి- ఎ -ముస్తఫా ప్రాంతంలోని ఓ ఇంట్లో చోరీ చేయడానికి ఓ దొంగ చొరబడ్డాడు. మద్యం మత్తులో ఉన్న ఆ దొంగ ఇంట్లోని విలువైన వస్తువులు, గోల్డ్, మొబైల్ ఫోన్ ను తీసుకున్నాడు. ఆ తర్వాత అక్కడినుంచి పారిపోవాల్సింది.. బదులుగా ఆ రూమ్ లోనే గురకపెట్టి నిద్రపోయాడు. మరుసటి రోజు ఉదయం రూమ్ నుంచి గురక శబ్దం వస్తున్నట్లు గుర్తించిన యజమాని డోర్ తెరిచి చూశాడు. నిందితుడు తాపీగా నిద్రపోతూ కనిపించాడు. ఆ దృశ్యం చూసి ఒక్కసారిగా షాక్ అయిన యజమాని.. నిందితుడ్ని పట్టుకుని పోలీసులకు అప్పగించాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.


# బిట్ల కౌసల్య మృతి పలువురి శ్రద్ధాంజలి




**వరంగల్ ఆగస్టు 13 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో గల కాకతీయ సేవా సమితి గౌరవ అధ్యక్షులు బిట్ల సుధాకర్ మాతృమూర్తి బిట్ల కౌసల్య (95) స్వర్గస్తులైనారు. కౌసల్య మృతి పట్ల అన్నపూర్ణ పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్ కోశాధికారి తోట చంద్రరావు, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు, సేవాసమితి న్యాయ నిర్ణీత జక్కం దామోదర్, ఆర్గనైజర్ బూర సంతోష్ కుమార్, మహిళా సభ్యురాలు సుంకర సుజాతదేవి సుంకర సుధాకర్, జనతా పరపతి సంఘం కోశాధికారి అనుమాండ్ల రమేష్, జై హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షులు పోశాల మల్లికార్జున్, వినాయక పరపతి సంఘం అధ్యక్షులు బత్తిని వీరభద్రయ్య గౌడ్, అయ్యప్ప పరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరు యోగానంద్, పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ఉపాధ్యక్షులు పసునూటి కోటేశ్వర్ ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల రాజు కోశాధికారి దేవులపల్లి ప్రభాకర్ సత్యం రాఘవేంద్ర పరపతి సంఘం, భద్రకాళీ పరపతి సంఘం, గోల్డెన్ పరపతి సంఘం, వివిధ సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కన్నెబోయిన రాజయ్య యాదవ్ స్థానికులు తదితరులు హాజరై మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

# వరంగల్ బార్దన్ మర్చంట్ అసోసియేషన్ ఎన్నిక

- అధ్యక్షునిగా కోరే వెంకటస్వామి
- ప్రధాన కార్యదర్శి మంద రమేష్ ఎన్నిక





**వరంగల్ ఆగస్టు 13 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ బార్దన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షునిగా కోరే వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు చిట్టి మల్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి మంద రమేష్, సహాయ కార్యదర్శి దానం సతీష్, కోశాధికారి పరిమళ విజయ్ కుమార్, ఆర్గనైజర్స్ జంజీరాల మొగిలి కమిటీ మెంబర్స్ కోరే కుమారస్వామి, చిరునోముల కృష్ణ, సంక సీతారామాంజనేయులు, గోనె రాము తదితరులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం కరీమాబాద్ దసరా రోడ్డులో గల మున్నూరు కాపు సంఘం భవనంలో ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి హాజరవుతున్నారని బార్దన్ అసోసియేషన్ ఎన్నికల అధికారి ముంజ సాయిబాబా తెలిపారు.

పీపుల్స్ డైరీ

వరంగల్

శుక్రవారం, 14 ఆగస్టు 2026

సంపుటి : 18, సంచిక : 154



## పీపుల్స్ డైరీ దినపత్రిక ఎఫెక్ట్ - తుమ్మ చెరువు చుట్టుపక్కల చెరువు చెత్త తొలగింపు








**మేడ్చల్ ఆగస్టు 13(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ ఎర్ర చెరువుకు చెత్త గతి అంటూ బుధవారం పీపుల్స్ డైరీ దినపత్రికలో ప్రచురితమైన కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. పీపుల్స్ డైరీ దినపత్రికలో కథనం ప్రచురితమైన వెంటనే డిప్యూటీ కమిషనర్ స్పందించి, ఎర్ర చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే చర్యలు చేపట్టారు. చెరువు చుట్టు పక్కల పేరుకుపోయిన వ్యర్థాలను సిబ్బంది ద్వారా తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. చెరువు పరిసరాలను చెత్తకుప్పగా మార్చేలా వ్యర్థాలను పడేస్తున్న వారిపై ఇకపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు. ప్రజలు కూడా చెరువు పరిసరాల్లో చెత్తను వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని అధికారులు సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజావాణి కథనంతో సమస్యపై తక్షణ స్పందన రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులో సైతం వ్యర్థ జలాలను కలవనీయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యపై స్పందించి చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ ఘనంగా తిరంగా ర్యాలీ

- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సముద్రాల హంస రాణి కృష్ణ గౌడ్





**మేడ్చల్ ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):-** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, గుండ్ల పోచంపల్లి 299 డివిజన్లో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 299వ డివిజన్లో గురువారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ సముద్రాల హంస రాణి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూనిన ర్యాలీ సభ్యులు దేశభక్తి నినాదాలతో డివిజన్లో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. త్రివేణి ఇంద్ర స్కూల్కు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు సైతం ర్యాలీలో పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా సముద్రాల హంస రాణి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "తిరంగా కేవలం ఒక జెండా కాదు.. భారతదేశ ఐక్యత, అఖండతకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి భారతీయుడు జాతీయ జెండాను గౌరవించాలి. 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత బలోపేతం చేస్తోంది" అన్నారు. కుల, మత, ప్రాంత, రాజకీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండా కింద ఒక్కటవ్వాలని, "దేశం ముందు.. దేశ ప్రయోజనాలు ముందు" అనే భావన ప్రతి భారతీయుడిలో బలపడాలని ఆమె పిలుపునిచ్చారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి తరానికి గుర్తు చేయడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు "భారత్ మాతాకీ జై", "వందే మాతరం" నినాదాలతో మార్మోగించారు. త్రివర్ణ పతాకాలతో 299వ డివిజన్ పరిధిలో సాగిన ర్యాలీ దేశభక్తి వాతావరణాన్ని నింపింది. "మన ఇంటిపై తిరంగా.. మన గుండెల్లో దేశభక్తి.. మన సంకల్పం వికసిత్ భారత్" అనే సందేశంతో ప్రతి ఇంటా జాతీయ జెండా రెపరెపలాడాలని బీజేపీ నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్, అర్జున్ బాబు, బూత్ అధ్యక్షులు మల్లేష్ ప్రభాకర్, బీజేపీ సెక్రటరీలు కే. సత్యనారాయణ, బాలకృష్ణ, శ్రీనివాస్, రాకేష్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వై. గిరి తదితరులు పిలుపునిచ్చారు.

## ఖాసీం భాయ్ తండలో ఘనంగా తీజ్ ఉత్సవాలు



- సంప్రదాయాల పరిరక్షణతోనే సమాజ అభివృద్ధి: ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఖాసీం భాయ్ తండలో లంబాడీ సోదరుల పవిత్ర సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ శారద రాజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట గౌరారం జగన్ గౌడ్, కౌన్సిలర్ మహేశ్వరి రాజేష్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీజ్ వేడుకల్లో పాల్గొని లంబాడీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తీజ్ పండుగ లంబాడీ సమాజం గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ కుటుంబ శ్రేయస్సు, పంటల సమృద్ధి, సమాజ శాంతి కోసం మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం విశిష్టమైన సంప్రదాయమని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. లంబాడీ సమాజం తమ ఆచారాలు, సంస్కృతిని కాపాడుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. గిరిజనుల అభ్యున్నతి, వారి సంప్రదాయాల పరిరక్షణకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ వారి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, జీఎస్ మహేశ్, రాఘవ రెడ్డి, సీహెచ్ శ్రీనివాస్ గౌడ్, వంశీ రెడ్డి, గోపు నాగరాజు, శ్రీపాల్ రెడ్డి, లడ్డు రెడ్డి, మున్సిపల్ అధికారులు రవీందర్ రెడ్డి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## టి2 క్వార్టర్స్ సమస్యలపై వినతిపత్రం అందచేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర




**భూపాలపల్లి ఆగస్ట్ 13 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి మున్సిపాలిటీలోని సింగరేణి టి2 క్వార్టర్స్ (వార్డులు 7, 26)లో నివసిస్తున్న కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న అత్యవసర మౌలిక వసతులు, భద్రతా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ రోజు హైదరాబాద్లోని సింగరేణి భవన్ లో సింగరేణి డైరెక్టర్ పి ఏ డబ్లు కి వినతిపత్రం అందించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకట రమణా రెడ్డి, వారితో పాటు టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్మికులు, వారి కుటుంబాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వినతిపత్రాన్ని స్వీకరించిన సింగరేణి డైరెక్టర్ (పి ఏ డబ్లు) సానుకూలంగా స్పందించారు. టి 2 క్వార్టర్స్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టి 2 క్వార్టర్స్లో ప్రధానంగా నెలకొన్న నీటి సమస్య, మెట్ల నిర్మాణం, యుజీడి వ్యవస్థ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి క్వార్టర్కు 1000 లీటర్ల సామర్థ్యం గల సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని, మొదటి మూడు లైన్లకు వెళ్లేందుకు పటిష్టమైన మెట్లు నిర్మించాలని కోరారు. అదేవిధంగా దెబ్బతిన్న (యు జీ డి) వ్యవస్థను పునరుద్ధరించి పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. క్వార్టర్స్ అటవీ ప్రాంతానికి సమీపంలో ఉండటంతో దొంగతనాలు, వన్యప్రాణుల సంచారం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని, నివాసితుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే అటవీ శాఖ అనుమతులను త్వరగా పూర్తి చేసి నిలిచిపోయిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాగర్ రెడ్డి, భూపాలపల్లి టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమయ్య, జాయింట్ సెక్రెటరీ రత్నం అవినాష్, బ్రాంచ్ సెక్రెటరీ భాసనపల్లి కుమారస్వామి, చెల్పూర్ గ్రామపంచాయతీ 10వ వార్డు మెంబర్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన సింగరేణి డైరెక్టర్ (పి ఏ డబ్లు)కు గండ్ర వెంకట రమణా రెడ్డి గారు, టీబీజీకేఎస్ మరియు బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాముత్తారం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**భూపాలపల్లి ఆగస్ట్ 13 పీపుల్స్ డైరీ..** జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్ధవంతంగా అందించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, గురువారం మహాముత్తారం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ, పోలీసు స్టేషన్లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కేసులను నాణ్యతతో దర్యాప్తు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## నేతకాని రాష్ట్ర నాయకులు సునారికాని బక్కయ్యకు నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఏటూరు నాగారం ఆగస్టు13 (పీపుల్స్ డైరీ) :** నేతకాని కుల సంఘం రాష్ట్ర నాయకులు, పెద్దలు సునారికాని బక్కయ్య అనారోగ్య సమస్యలతో మృతి చెందగా, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ.. బక్కయ్య తమ అందరికీ పెద్దన్నలా ఉండేవారని, చిన్ననాటి నుంచే ఆయనతో తనకు స్నేహబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, శివాలయం కమిటీ చైర్మన్ మడూగూరు ప్రసాద్, కన్నాయిగూడెం మండల మాజీ అధ్యక్షుడు అఫ్సర్ పాషా, మేడారం ట్రస్ట్ బోర్డు సభ్యులు చామర్తి కిషోర్, 6వ వార్డు మెంబర్ ముమ్మనేని రమేష్, టౌన్ అధ్యక్షుడు కే. రంజిత్, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఈర్సవడ్ల కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి వావిలాల నర్సింగరావు, నేతకాని కంటి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుల నియామకం


### రేగొండ అధ్యక్షులుగా పున్నం రవి, కొత్తపల్లి గోరి అధ్యక్షులుగా ఓం ప్రకాష్ ,



**రేగొండ ఆగస్టు 13 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రేగొండ , గోరికోతపల్లి ,మండలాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,అధికారికంగా ప్రకటించరు రేగొండ మండలాధ్యక్షుడిగా పున్నం రవి , గోరికోతపల్లి మండలాధ్యక్షుడిగా సుదనబోయిన ఓం ప్రకాష్, నియమిస్తూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, గురువారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం వారిని అధ్యక్షులుగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన పున్నం రవి,ఓం ప్రకాష్ లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మండల అధ్యక్ష పదవి అప్పగించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి కృషి చేస్తామని నాయకులను కార్యకర్తల సహకారంతో పని చేస్తామని రేగొండ,గోరికొత్తపల్లి ,మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలి

### ఢిల్లీలోనీ నివాసంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీ ఈటల రాజేందర్




**మేడ్చల్ ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):-** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఢిల్లీలోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రతి భారతీయ పౌరుడు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగస్వామి కావాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ జెండాతో సెల్ఫీ దిగి, Har Ghar Tiranga వెబ్‌సైట్" (https://reference-url-citation.invalid/0)లో అప్‌లోడ్ చేయాలని కోరారు. జాతీయ జెండా మన దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ, స్వాతంత్ర్య దినోత్సవ వేళ దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని ఆయన అన్నారు.

## ఇంద్ర నగర్ కాలనీలో గుర్తుతెలియని ద్విచక్ర వాహనం

**నంబర్ ప్లేట్ లేకపోవడంతో అనుమానాలు-పోలీసులే వాహనాన్ని తరలించాలని కాలనీవాసుల విజ్ఞప్తి**



**మేడ్చల్ ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ డివిజన్ పరిధిలోని ఇంద్ర నగర్ కాలనీలో గత ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు ఓ ప్లేజర్ ద్విచక్ర వాహనాన్ని వదిలి వెళ్లిన ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. కాలనీలోని ఓ ప్రాంతంలో వాహనం ఆదివారం నుంచి అక్కడే ఉండగా, దాని గురించి స్థానికులకు ఎలాంటి సమాచారం లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వాహనానికి నంబర్ ప్లేట్ లేకపోవడంతో అది ఎవరిదో గుర్తించడం స్థానికులకు సాధ్యపడటం లేదు. వాహనాన్ని ఉపయోగించకుండా అక్కడే వదిలి వెళ్లడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, వాహనాన్ని పరిశీలించి అవసరమైతే అక్కడి నుంచి తరలించాలని కోరుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు వాహనాన్ని ఎందుకు వదిలి వెళ్లారనే విషయంపై పోలీసులు విచారణ చేపట్టి, వాహనం యజమాని వివరాలను గుర్తించాలని ఇంద్ర నగర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మురుగు కాలువల సమస్యలపై మున్సిపల్ అధికారుల దృష్టి



**మేడ్చల్:** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మురుగు కాలువల సమస్యలపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించారు. డిప్యూటీ కమిషనర్ ఎన్. సుధాంష్ కాలనీలో పర్యటించి అంతర్గత మురుగు కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలువల్లో మురుగునీటి ప్రవాహం, పారిశుధ్య పరిస్థితులు, పేరుకుపోయిన చెత్త, మట్టి తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. మురుగునీరు సాఫీగా ప్రవహించేందుకు కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతు పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు. కాలువల శుభ్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు మురుగు నీటి సమస్యలు, పారిశుధ్య ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో SWM డీఈ విజయలక్ష్మితో పాటు సంబంధిత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## కీసర లైబ్రరీ పనులకు మోక్షం..!

**పూర్తయిన పనులు.. ప్రజలకు అందుబాటులోకి లైబ్రరీ**



**మేడ్చల్ ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** కొంతకాలంగా మందగించిన కీసర గ్రామ లైబ్రరీ పనులు జిల్లా కలెక్టర్, మేడ్చల్--మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు చేసిన విజ్ఞప్తితో వేగం పుంజుకున్నాయి. మధ్యలో నిలిచిపోయిన పనులు పూర్తికావడంతో లైబ్రరీ ఈరోజు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. లైబ్రరీ పనులు పూర్తయి అందుబాటులోకి రావడంపై కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు. కీసర లైబ్రరీని అధికారికంగా ప్రారంభించి విద్యార్థులు, పుస్తకప్రియులు, ఉద్యోగార్థులు, యువత, మహిళలకు మరింత ప్రయోజనం చేకూరేలా అవసరమైన పుస్తకాలు, సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. లైబ్రరీ అభివృద్ధికి సహకరించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నాయకపు మాధురి, పాలకమండలి సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కీసర గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు చిలక ముత్యాలు ముదిరాజ్, గ్రామ నాయకులు తుడుం ఆగమయ్య, పండుగ రాజలింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర కుటుంబానికి అండగా నిలిచిన ఆత్మీయ బంధం



**భీమదేవరపల్లి ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామానికి చెందిన ఎలిగేటి ప్రవళిక--రమేష్ దంపతుల కుమార్తె అక్షర ఇటీవల మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ కష్ట సమయంలో ప్రవళికతో కలిసి చదువుకున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. అక్షర కుటుంబాన్ని పరామర్శించిన పూర్వ విద్యార్థులు రూ.17 వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలిచారు. అనంతరం అక్షర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చదువుకున్న రోజుల బంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆపద సమయంలో కుటుంబానికి తోడుగా నిలవడం ద్వారా తమ ఆత్మీయతను చాటుకున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం,అందించాలి

- **జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అధికారి నాగసాగర్**



**భూపాలపల్లి ఆగస్ట్ 13 పీపుల్స్ డైరీ..** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం, వసతులు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అధికారి నాగసాగర్ తెలిపారు. గురువారం మేడిపల్లి, మహదే వ్‌పూర్, కాళేశ్వరం ఆశ్రమ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వసతులు, పాఠశాలల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాలల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజనం, వసతులు, పాఠశాలలో ఎదు-రవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మహదేవ్‌పూర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన డీటీడీఓ, భోజన నాణ్యత, అమలు చేస్తున్న కామన్ మెనూపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మూడు పాఠశాలల్లో కామన్ మెనూ సక్రమంగా అమలు అవుతున్నట్లు, ఉపాధ్యాయులు రూపొందించిన లెసన్ ప్లాన్స్ సంతృప్తికరంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యా యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల మధ్య సమన్వయం బాగుందని, పాఠ శాలల్లో సానుకూల వాతా వరణం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన సందర్భంగా వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, విద్యార్థులందరూ సంతోషంగా ఉన్నట్లు గుర్తించినట్లు డీటీడీఓ నాగసాగర్ తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కొత్త పింఛన్లకు దరఖాస్తులు...అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి



**మేడ్చల్ ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ సర్కిల్, మేడ్చల్ పట్టణ పరిధిలో కొత్త పింఛన్ల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఈత--కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులతో పాటు పైలేరియా, డయాలసిస్, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా వంటి వ్యాధులతో బాధపడుతున్న అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.4,016, వితంతువులు, ఒంటరి మహిళలు, ఈత--కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులకు రూ.2,016 చొప్పున పింఛన్ అందనున్నట్లు తెలిపారు. సంబంధిత అర్హతలను బట్టి అవసరమైన ధృవీకరణ పత్రాలను దరఖాస్తుతో జత చేయాలని సూచించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులు చేయూత పోర్టల్ నుంచి సాధారణ దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి వివరాలతో, అవసరమైన పత్రాలను జతచేసి మేడ్చల్‌లోని జవీజ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని మహేష్ కురుమ సూచించారు. సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు అని, అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి-వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **ఏటూరునాగారం డివిజన్‌లో అటవీశాఖ అధికారుల బైక్ ర్యాలీ, నిరసనలు**



**ఏటూరునాగారం ఆగస్టు13 పీపుల్స్ (డైరీ) :** వేటగాళ్ల అమర్చిన కరెంటు ఉచ్చులకు బలైన నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏటూరునాగారం సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్, నార్త్ ఎఫ్ఆర్ఓ అశోక్, తాడ్వాయి ఎఫ్ఆర్ఓ రమేష్‌లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ముందుగా ఎఫ్‌డీఓ రమేష్ అమరుడికి నివాళులు అర్పించారు. అనంతరం వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి ఏటూరునాగారం డివిజన్‌లో పరిధిలోని అటవీశాఖ అధికారులు అటవీశాఖ కార్యాలయం నుంచి కూరగాయాల మార్కెట్ వరకు బైక్ ర్యాలీ, నిరసనలు చేపట్టారు. అనంతరం బస్టాండ్ వద్ద ఎఫ్ఆర్ఓలు మాట్లాడుతూ బూర్గంపాడు మండలం నకిరిపేట సమీపంలో అడవిలో జంతువుల కోసం వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చు తగిలి చెరువు సింగారం వెస్ట్ బీట్ నవీన్ చనిపోయారు. ఈ మరణానికి కారణమైన వేటగాళ్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం చేసుకొని జీవించాల్సిన కుటుంబం, భార్య, పిల్లలు ఆగమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని ప్రజలు, యువకులు, వేటగాళ్లు మీ అవసరాల కోసం మా ప్రాణాలతో ఆటలు ఆడుకోవద్దని వేడుకున్నారు. అడవులను కాపాడే మాకు వన్యప్రాణుల పేరుతో కరెంటు ఉచ్చులు పెట్టి మా ఉసురుపోసుకోవద్దని విన్నవించారు. చేతులెత్తి వేడుకుంటున్నాము. అడవుల్లో ఉచ్చులు పెట్టొద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం, వెంకటాపురం డివిజన్ జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్, మంగపేట ఇన్‌చార్జ్ లాయక్ హుస్సేన్, జూనియర్ ఫారెస్టు ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, శేషు, ఏటూరునాగారం దక్షిణం, ఏటూరునాగారం ఉత్తరం, తాడ్వాయి, మంగపేట, వెంకటాపురం(కె), వాజేడు. దూలపురం రేంజ్‌లకు చెందిన డిప్యూటీఎఫ్ఆర్ఓలు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనకల్-కానుకుంట రహదారికి తాత్కాలిక మరమ్మతులు

- **వర్షాకాల ఇబ్బందులకు తాత్కాలిక పరిష్కారం.. గ్రామస్తుల కృతజ్ఞతలు**



**మేడ్చల్ ఆగస్టు 13(పీపుల్స్ డైరీ):-** నూతనకల్ నుంచి కానుకుంట వరకు ఉన్న రహదారి వర్షాకాలంలో అధ్వానంగా మారడంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై గుంతలు ఏర్పడి, వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతున్న పరిస్థితిని స్థానికులు సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో నూతనకల్ కౌన్సిలర్ సద్దిసురేష్ రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్ తదితరులు VLN కోల్డ్ స్టోరేజ్ యజమాని కుతాడి శ్రీనివాస్‌తో మాట్లాడి రహదారి సమస్యను వివరించారు. స్పందించిన కుతాడి శ్రీనివాస్ సానుకూ లంగా స్పందించి, ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించేలా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టించారు. వర్షాకాలంలో రహదారి దుస్థితి కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులకు తాత్కాలికంగా పరిష్కారం లభించడంతో నూతనకల్, కానుకుంట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యను గుర్తించి రహదారి మరమ్మతు లకు సహకరించిన కుతాడి శ్రీనివాస్‌కు గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అయితే వర్షాకాలం పూర్తయ్యేలోగా రహదారికి శాశ్వత ప్రాతిపదికన మరమ్మ తులు చేపట్టి, నాణ్యమైన రహదారిని నిర్మించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## అక్రమ పార్కింగ్‌తో ముగ్గురు విద్యార్థులు పరీక్షకు దూరం

- **పార్కింగ్ వసూళ్లతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం**
- **పరీక్షా కేంద్రం వద్ద గందరగోళం.. తల్లిదండ్రుల ఆవేదన**






**మేడ్చల్ ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):-:** పరీక్ష రాయాలనే ఆశతో పరీక్షా కేంద్రానికి చేరుకున్న విద్యార్థులకు పార్కింగ్ సమస్య తీవ్ర ఇబ్బందులు కలిగించింది. కీసరలోని వసంత వైబ్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్--టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, TOSION డిజిటల్ జోన్ (IDZ-1: 42158, (IDZ-2: 42159), కీసర క్యాంపస్--1, 2 పరీక్షా కేంద్రాల వద్ద పార్కింగ్ నిర్వహణపై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ప్రైవేట్ పార్కింగ్ పేరుతో కొందరు వ్యక్తులు వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాహనాలను పార్కింగ్ చేసే క్రమంలో జాప్యం జరగడంతో పరీక్షా సమయానికి కేంద్రాల్లోకి చేరుకోవడంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**పరీక్షా కేంద్రానికి వచ్చినా.. పరీక్ష రాయలేకపోయారు!**

పార్కింగ్ సమస్య కారణంగా ఏర్పడిన ఆలస్యంతో ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేకపోయారని సమాచారం. పరీక్ష సమయానికి కేంద్రం వద్దకు చేరుకున్నప్పటికీ పార్కింగ్, వాహనాల నిలిపివేతలో ఏర్పడిన గందరగోళం కారణంగా సమయానికి లోపలికి వెళ్లలేకపోయామని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్ష రాసేందుకు ముందుగానే వచ్చాం. కానీ పార్కింగ్ సమస్యతో ఆలస్యం కావడంతో పరీక్ష రాసే అవకాశం కోల్పోయాం. మా భవిష్యత్తుకు ఎవరు బాధ్యత వహిస్తారు?" అంటూ బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**పార్కింగ్ పేరుతో వసూళ్లపై విచారణకు డిమాండ్**

పరీక్షా కేంద్రాల వద్ద పార్కింగ్ నిర్వహణకు ఎవరు అనుమతి ఇచ్చారు? వసూళ్లు చేసేందుకు అధికారిక అనుమతులు ఉన్నాయా? పార్కింగ్ నిర్వహణకు సరైన ఏర్పాట్లు ఎందుకు చేయలేదు? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల నుంచి వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పరీక్షా కేంద్రాల వద్ద ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరుతున్నారు. పార్కింగ్ వ్యవస్థను అధికారికంగా పర్యవేక్షించి, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేట్ పార్కింగ్ పేరుతో అక్రమంగా వసూళ్లు జరిగాయనే ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పార్కింగ్ సమస్య ఒక రోజు ఇబ్బందిగా ముగిసిపోవచ్చు.. కానీ పరీక్ష కోల్పోయిన విద్యార్థికి అది భవిష్యత్తుపై ప్రభావం చూపే ఘటనగా మారొచ్చు. ఈ ఘటనపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

పీపుల్స్‌డైరీ
వరంగల్
శుక్రవారం, 14 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 154


# విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి-సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై షీ టీం అవగాహన



**మేడ్చల్, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):** మేడ్చల్ పట్టణంలోని అక్షర డిగ్రీ కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళల భద్రత, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ నేరాలకు గురికాకుండా అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి సమాచారాన్ని పంచుకో వద్దని సూచించారు. విద్యార్థినులు బయటకు వెళ్లే సమయంలో ఎవరైనా వేధింపులకు పాల్పడినా, ఇబ్బందులు కలిగించినా వెంటనే షీ టీంకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా ధైర్యంగా స్పందించాలని, ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి ప్రభావంతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై వీరస్వామి, కానిస్టేబుల్ వెంకటేష్, కళాశాల డైరెక్టర్ రాజేష్, ప్రిన్సిపల్ శిల్ప, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానేత ఎర్ర సత్యం

- **అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం**
- **టిఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా**



**కరీంనగర్:ఆగస్టు 13పీపుల్స్ డైరీ :**దివంగత జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అఖిల్ పాషా మాట్లాడుతూ ఎర్ర సత్యం వారి జీవితాన్ని, ప్రజల కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారని అన్నారు.ఎర్ర సత్యం ఒక వ్యక్తి కాదు బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడని, అధికారాన్ని తన స్వార్థానికి కాకుండా ప్రజల సంక్షేమానికి ఉపయోగించిన నాయకుడు" అని కొనియాడారు. ఆయన జడ్చర్ల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎర్ర సత్యం బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలను అసెంబ్లీతో పాటు ప్రజా వేదికలపై బలంగా వినిపించారని, పేదల అభ్యున్నతి, విద్య, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఆయన సేవలు, ప్రజల కోసం చేసిన కృషి కారణంగానే నేటికీ ఆయనను ప్రజలు స్మరించుకుంటున్నారని పేర్కొన్నారు. వివిధ వార్తా కథనాల్లోనూ ఎర్ర సత్యాన్ని పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన నాయకుడని ఆయన గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు జింక లావణ్య, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి మహబూబ్ అలీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా మహిలా అధ్యక్షురాలు రాచురి అరుణ, జిల్లా మైనారిటీ నాయకులు అర్షత్ బిన్ అలీ, నాయకులు ఇశ్రత్ శావాలి, సాధనందం, జడగల శ్రీనివాస్, విద్యార్థి విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా ఘనంగా బైక్ ర్యాలీ



**శంకరపట్నం అగస్టు :13 పీపుల్స్ డైరీ :** మండలంలోని స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా శంకరపట్నం మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని తాడికల్ గ్రామం నుంచి కేశవపట్నం బస్టాండ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది.బీజేపీ మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి, దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా జాతీయ ఐక్యత, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించడమే లక్ష్యమన్నారు. ర్యాలీ సందర్భంగా వందేమాతరం, భారత్ మాతాకీ జై నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య వంకాయ గూడెం సర్పంచ్ వెన్నెం మల్లేష్, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, నిమ్మశెట్టి సంపత్, మందాడి జగ్గారెడ్డి, చెర్ల శ్రీనివాస్, శివారెడ్డి, వీరార్జున్, గౌరవేని శ్రీనివాస్, కొండల్, వివిధ మోర్చాల అధ్యక్షులు చెర్ల అనిత, కనకం కుమార్, బొజ్జ సాయి ప్రకాష్, రేమిడి రాజిరెడ్డి, లోకిని కుమార్ లతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- **యూఎస్పిసి రాష్ట్ర నాయకులు అటుకుల శ్రీనివాసరెడ్డి**



**భీమదేవరపల్లి ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ ):** దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మొదటి దశలో భాగంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ రాజేష్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం సమర్పించడం జరిగింది. అనంతరం యూఎస్పీసీ రాష్ట్ర నాయకులు,డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలైనా అమలు చేయడం లేదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డిఎ లు పెండింగ్లో ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షనర్ల కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం లేదని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయకపోవడం, ఆశాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని, పర్యవేక్షకు పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీ,మోడల్,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహించనున్నామని, అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దోరి రమేష్ ,టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్ రాజేంద్రం, డిటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి రవీందర్, మాడుగుల నవీన్ కుమార్,టిపిటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆర్.భిక్షపతి, కె.కొమురయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సమ్మయ్య, జి.ప్రదీప్ కుమార్,పి ఈ టి అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎ.మోహన్,సీనియర్ నాయకులు ఎన్.భాస్కర్ రెడ్డి,బి.ఉమాదేవి, జి. రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, స్టాలిన్, రాజానాయక్, వి.సతీష్, కామారపు శ్రీనివాస్, బి.అశోక్ కుమార్, ఎం.విజయకుమార్, పి.లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి మత్తుకు యువత దూరంగా ఉండాలి

- **విద్యార్థులకు అవగాహన కల్పించిన జమ్మికుంట పోలీసులు**



**జమ్మికుంట అగస్ట్ 13పీపుల్స్ డైరీ:** జమ్మికుంట: మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, సిగరెట్లు తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జమ్మికుంట ఎస్సై జె. రవి సూచించారు. జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆవరణలో ఎస్సై జె. రవి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జె. రవి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం ఒక తీవ్రమైన సమస్యగా మారుతోందని అన్నారు. ముఖ్యంగా యువత చెడు స్నేహాలు, తాత్కాలిక సరదా, ఇతరుల ప్రేరణతో మత్తు పదార్థాలకు అలవాటు పడే ప్రమాదం ఉందన్నారు. ఒకసారి మత్తు పదార్థాలకు బానిసైతే చదువు, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. డ్రగ్స్, గంజాయి, సిగరెట్లు తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి చదువులో రాణించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. విద్యార్థులు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలుసుకున్నప్పుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కూడా పోలీసులకు సహకరించి మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సందేహాలను పోలీసు సిబ్బంది నివృత్తి చేసి, మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిత తనిఖీ చేసిన సర్పంచ్ స్వప్న

**వైద్య సిబ్బందికి సమయపాలన పాటించాలని సూచన**



**సైదాపూర్ ఆగస్టు 13 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ఎస్ ని సైదాపూర్ గ్రామ సర్పంచ్ మునిగంటి స్వప్న - సంతోష్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందుల నిల్వలు, డాక్టర్లు మరియు సిబ్బంది హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రుల పాత్ర కీలకమని, ఎవరికీ ఎలాంటి వైద్య సాయం కావాలన్నా ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలని సర్పంచ్ స్వప్న సంతోష్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపగోని నవీన్,వార్డ్ సభ్యులు వంగ తిరుమలేష్, పొడిశెట్టి అజయ్, మునిగంటి రాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్



**సైదాపూర్ ఆగస్టు 13 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ మునిగంటి స్వప్న సంతోష్ ఈ కార్యక్రమానికి హాజరై, ప్రతి ఇంటికి వెళ్లి 6.మొక్కల చొప్పున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న - సంతోష్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, హితమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నివారణతో పాటు ప్రతి ఇంటి ముందు మొక్కలు పెంచడం ద్వారా గ్రామాన్ని పచ్చదనంతో కళకళలాడించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గోపగోని నవీన్,పంచాయతీ కార్యదర్శి బోనగిరి సారయ్య , వార్డు సభ్యులు వంగ తిరుమలేష్, పొడిశెట్టి అజయ్, మునిగంటి రాజు, మునిగంటి రాధిక, వేముల తనుశ్రీ - సాయికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం భరోసా




**సైదాపూర్ ఆగస్టు 13 ( పీపుల్స్ డైరీ ) :** హర్షం వ్యక్తం చేస్తున్న పెసరు కుమారస్వామి ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని అందుకు నిదర్శంగా 2026-27 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా 4,21,727 మంది మత్స్యకారులు, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 16000 మంది మత్స్యకారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుందని కరీంనగర్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి ముదిరాజ్ గురువారం రోజున ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ, మత్స్య శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి మరియు బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య కారులకు బీమా పథకం ద్వారా అందే ప్రయోజనాలు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే -- రూ.5.00 లక్షలు,శాశ్వత సంపూర్ణ వైకల్యానికి -- రూ.5.00 లక్షలు శాశ్వత పాక్షిక వైకల్యానికి -- రూ.2.50 లక్షలు, ప్రమాదవశాత్తు ఆసుపత్రిలో చికిత్స పొందితే -- గరిష్ఠంగా రూ.25,000 వరకు వైద్య సహాయం. అందిస్తుందని అన్నారు, మత్స్య కారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో గ్రూపు ప్రమాద పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలపడం చాలా సంతోష దయకం, కరీంనగర్ జిల్లాలోని సభ్యత్వం కలిగిన మత్స్యకారులు 16000 మంది మత్స్యకారులకు ఈ స్కీం వర్తిస్తుందని వారు తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని ప్రతి సభ్యత్వం కలిగిన మత్స్య కారుడు ఎన్ ఎఫ్ డి పి సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

# లస్మక్క పల్లి లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**వీణవంక ఆగస్టు 14( పీపుల్స్ డైరీ ) :** మండలంలోని లస్మక్క పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి గ్రామ కాంగ్రెస్ కమిటీని సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ అధ్యక్షతన నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మెజార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది అధ్యక్షులుగా గోపు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దసారపు లిఖిల్ లు ఏకగ్రీవ ఎన్నిక కావడం జరిగింది మిగతా కార్యవర్గాన్ని త్వరలోనే భర్తీ చేస్తామని మండల నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంకణాల జగదీశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ దసారపు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి ,జున్నుతుల మధుకర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీపతి రెడ్డి,పల్లెర్ల కిరణ్ ఇస్సాక్,వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాలుగోన్నారు

## పురుగుమందుల జాగ్రత్తలపై అవగాహన



**సైదాపూర్ ఆగస్టు 13 ( పీపుల్స్ డైరీ ) :** వెంకటేశ్వరపల్లి: డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ సహకారంతో, నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో బీసీఐ ఉత్తమ పత్తి నిర్వహణ పద్ధతుల్లో భాగంగా వెంకటేశ్వరపల్లి గ్రామంలో రైతులకు పురుగుమందుల జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్ దమయంతి గారు మాట్లాడుతూ, రైతులు పురుగుమందులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే ఉపయోగించాలని, పురుగుమందుల లేబుల్‌పై ఉన్న సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో వ్యక్తిగత రక్షణ పరికరాలు ( పి పి ఈ ఉపయోగించడం ద్వారా ఆరోగ్యపరమైన ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం వావిలి ఆకుల కషాయం తయారీపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించి, దాని తయారీ విధానం, సహజ పంట రక్షణ పద్ధతిగా ఉపయోగాలు మరియు ప్రయోజనాలను రైతులకు వివరించారు. అలాగే అత్యంత ప్రమాదకరమైన పురుగుమందులు ( హెచ్ హెచ్ పి ఎస్ ) వల్ల కలిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన నివారణ చర్యలు, సురక్షితమైన ప్రత్యామ్నాయాలు మరియు ఉత్తమ పంట రక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం గ్రామంలో హెచ్ హెచ్ పి అవగాహన ర్యాలీ నిర్వహించి, రైతులు మరియు గ్రామ ప్రజలకు పురుగుమందుల సురక్షిత వినియోగం, హెచ్ హెచ్ పి ల వల్ల కలిగే ప్రమాదాలు మరియు పర్యావరణహిత పంట రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్లు తిరుపతి, రావుల లత, గ్రామ సర్పంచ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఉన్నత చదువుల కోసం ఉపాధ్యాయుల ఆర్థిక సాయం



**భీమదేవరపల్లి ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ ) :** ప్రతిభకు పేదరికం అడ్డంకి కాకూడదనే గొప్ప సంకల్పంతో భీమదేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరోసారి తమ మానవత్వాన్ని, ఉదారతను చాటుకున్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, చదువుపై ఉన్న పట్టుదలతో బీటెక్ విద్యను అభ్యసిస్తున్న పూర్వ విద్యార్థిని హాసినికి విద్యాభ్యాసం అంతరాయం లేకుండా కొనసాగేందుకు పాఠశాల ఉపాధ్యాయులందరూ కలిసి రూ. 11,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హాసినితో పాటు ఆమె తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, “ఆర్థిక పరిస్థితులు ఏవైనా చదువును మాత్రం ఆపకండి... మీ బిడ్డ ఉన్నత స్థాయికి ఎదగడానికి మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది” అని నిండు భరోసానిచ్చారు. ఒక విద్యార్థి భవిష్యత్తుకు చేయూతనివ్వడం అంటే కేవలం ఒక కుటుంబానికే కాకుండా, మొత్తం సమాజ భవిష్యత్తుకే వెలుగునివ్వడమని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు. హాసిని తన లక్ష్యాన్ని సాధించి, ఉన్నత స్థాయికి ఎదిగి మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## నారాయణపూర్ గ్రామానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన..

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు**



**కరీంనగర్ ఆగస్టు 13 పీపుల్స్ డైరీ :** నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి, గ్రామస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ గ్రామస్తులు గత ఐదు రోజులుగా చేపట్టిన నిరాహార దీక్షకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు కొప్పుల వెంకటేష్ మద్దతు ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కొప్పుల వెంకటేష్ మాట్లాడుతూ, నారాయణపూర్ గ్రామం ముంపు సమస్యను పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న దృష్టికి ఇది వరకే తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామస్తులతో తీన్మార్ మల్లన్న వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు నారాయణపూర్ గ్రామాన్ని స్వయంగా సందర్శించి, గ్రామంలోని వాస్తవ పరిస్థితులను పరిశీలించి, సమస్యను మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులు తీన్మార్ మల్లన్నను కోరారు నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించే దిశగా ప్రభుత్వం నుంచి అవసరమైన చర్యలు తీసుకునేలా సహకరించాలని తీన్మార్ మల్లన్న గారికి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారుతమ గ్రామానికి రావాలని తీన్మార్ మల్లన్న ను గ్రామస్తులు ఆహ్వానించారు గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించిన తీన్మార్ మల్లన్న, నారాయణపూర్ గ్రామాన్ని స్వయంగా సందర్శించి గ్రామస్తుల సమస్యలను తెలుసుకుంటానని హామీ ఇచ్చారని కొప్పుల వెంకటేష్ తెలిపారు. గ్రామస్తుల న్యాయమైన డిమాండ్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామస్తుల సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని విధాలుగా సహకరిస్తామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కొప్పుల వెంకటేష్, గంగాధర మండల అధ్యక్షుడు ముక్కెర గంగరాజు యాదవ్, గంగాధర మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బండ గంగరాజు, ముక్కెర పర్శ రాములు, సందవేణి సతీష్, గుండవేణి వంశీ, జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బూత్కురి మధు, గుండవేణి నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికుల కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- **హమాలి కార్మికుల కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఏంఆర్ఓ కు వినతి పత్రం అందచేసిన సిఐటీయు జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్**



**వీణవంక ఆగస్టు 14( పీపుల్స్ డైరీ) :** మండల్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని తాసిల్దారు ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం తాసిల్దారు ము ద్దసాని రమేష్ కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ హమాలి కార్మికులు అనేక సంవత్సరాల నుండి బస్తాలు ఎగుమతులు దిగుమతులు చేస్తూ పనిచేస్తున్నారు కానీ వారికి ఎలాంటి బెనిఫిట్స్ ప్రభుత్వం నుండి రావరావడం లేదు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తదితర సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఐన ఇంతవరకు ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదు హమాలి కార్మికులు ఎగుమతులు దిగుమతులు బస్తాలను సరుకులను ప్రజలకు ప్రభుత్వానికి ఎంతో పని చేస్తున్నారు. అందుకు హమాలీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి సంక్షేమ పథకాలు అమలు చేయాలి హమాలి కార్మికులకు హెల్త్ కార్డులు జారీ చేసి ఉచిత వైద్య సేవలు అందించాలి అని ప్రభుత్వం చే కార్మికుల అందరికీ 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 6000 రూపాయలు పింఛను ఇవ్వాలి ఇండ్లు లేని హమాలీ కార్మికుల అందరికీ ప్రభుత్వమే భూమిని కొనుగోలు చేసి 120 గజాల స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలి అని ప్రభుత్వం నేరుగా గుర్తింపు కార్డులు అందించాలి ప్రమాదంలో మరణించిన అమాలి కార్మికులకు 25 లక్షల రూపాయలు న నష్టపరిహారం చెల్లించాలి ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు లేనియెడల హమాలి కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ మండల అధ్యక్షులు గుంపుల సంపత్, హమాలి మండల ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల రాజయ్య, ఏలవేని కుమార్, పోల్ వినయ్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలను నిర్మించాలి

- **మత,కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతాం.**
- **మహనీయుల వారసత్వాన్ని ముందుకు నడపాలి.**
- **నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి శక్తివంతమైన సైన్యంగా తయారుచేసేందుకు ఎమ్మార్పిఎస్ శ్రేణులు శ్రమించాలి.**
- **ఎమ్మార్పిఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్లు**



మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని, ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తుందని ఎంఎస్పి హనుమకొండ మాజీ జిల్లా అధ్యక్షులు బందారి సురేందర్ మాదిగ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు విద్యా భారతి స్కూల్లో ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పి అనుబంధ సంఘాల భీమదేవరపల్లి మండల అన్ని విభాగాల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మాట్ల వెంకట స్వామిమాదిగ సభ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపూరి వెంకటేశ్వర్లు, అనుమకొండ జిల్లా ఎమ్మెస్పి పార్టీ మాజీ అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగా మాట్లాడుతూ... ఈదేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలన వివక్షతకు గురై పేదరికంలోనే మిగిలిపోయామని, అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు పేదరికన్ని నిర్మూలించేందుకు ఉద్యమించాలని అన్నారు. రాజకీయ చైతన్యాన్ని సృహను విడువకుండా బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్థాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని అన్నారు. ఎమ్మార్పిఎస్ అన్ని అనుబంధ విభాగాల కమిటీలు రద్దు ఐనా సందర్భంగా నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని అన్ని అనుబంధ విభగాలను సంస్థగతంగా పునరనిర్మాణం చేసుకొని శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు. నూతన విద్యార్థి, యువ తరాన్ని ఉద్యమంలోకి తీసుకోచ్చి క్షేత్ర స్థాయిలో శ్రమించాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాల సాధనకి, పీడిత వర్గాల విముక్తికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన ఉద్యమ కార్యాచరన విజయవంతం కోసం నాయకులందరు పనిచేయాలని, నూతన కమిటీలు, అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసుకొని బలంగా తయారు కావాలని అందుకు శ్రేణులు గ్రామాలకు తరాలలని కోరారు. ఈకార్యక్రమంలో మాట్ల వెంకటస్వామి మాదిగ, వి హెచ్ పీ ఎస్ మండల అధ్యక్షులు పెండాల కుమార్, ఐలెపాక స్వామి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు స్వామి, శిఖ సురేష్,పారినందుల మహేందర్,మాడుగుల ప్రభుదాస్, వేల్పుల ప్రశాంత్, పార్నందుల సురేష్, నాగిన్ల చందర్ , మంగళపల్లి దిలీప్,కాదాస్ ప్రవీణ్,గజ్జల వెంకటస్వామి పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా త్రివర్ణ పతాక ర్యాలీ



**వీణవంక ఆగస్టు 14( పీపుల్స్ డైరీ ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ జిల్లా సంఘటన మంత్రి పందెం ప్రణీత్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పందెం ప్రణీత్ మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడారని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. ఏబీవీపీ జాతీయ పునర్నిర్మాణాన్ని ధ్యేయంగా చేసుకొని విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, జ్ఞానం, శీలం, ఏకత వంటి విలువలను పెంపొందిస్తూ నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ సామాజిక బాధ్యతను గుర్తించి దేశహితం కోసం పనిచేయాలని, జాతీయ పునర్నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. “యువతే భారతదేశ భవిష్యత్తు” అనే స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తిరంగా ర్యాలీలో పాల్గొనడం గర్వకారణమని పేర్కొంటూ దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్, వీణవంక మండల కన్వీనర్ సిద్ధార్థ్, మండల కో-కన్వీనర్ వినయ్, విష్ణు, విశాల్, అఖిలేష్ తదితర ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యం

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి**

**వీణవంక ఆగస్టు 14( పీపుల్స్ డైల్ ) :** హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమమే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాజకీయాల ప్రధాన అజెండా అని కామిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ ప్రతి సమస్య పై స్పందిస్తూ ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, సాగునీటి వసతులు, విద్యుత్, వైద్య సేవలు, రైతుల సమస్యలు, యువత ఉపాధి హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ వంటి అంశాలపై నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వడితల ప్రణవ్ ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం ప్రెస్‌మీట్లు, సోషల్ మీడియా ప్రచారానికే పరిమితమవుతున్నారని విమర్శించారు. ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సింది పోయి రాజకీయ విమర్శలతో కాలం గడపడం సరికాదన్నారుప్రజలకు వాస్తవాలు తెలుసునని, అసత్య ప్రచారాలతో ప్రజల విశ్వాసాన్ని పొందలేరని వ్యాఖ్యానించారు. డంపింగ్ యార్డ్, రైతుల సమస్యలు, ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి,తాగునీటి సమస్య, ధాన్యం కొనుగోళ్లు, మున్సిపల్ సమస్యలు వంటి కీలక అంశాలపై వడితల ప్రణవ్ తన స్పష్టమైన వైఖరిని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా కేవలం ప్రచారానికే పరిమితమైతే ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం డంపింగ్ యార్డు రద్దు కోసం ఎమ్మెల్యే



పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న కృషికి ప్రజలు అండగా నిలుస్తున్నారని, ప్రజల విశ్వాసమే ఆయన నాయకత్వానికి నిదర్శనమని కామిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు

# వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**హుజూరాబాద్, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** హమాలీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ మండల్ హమాలీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం హుజూరాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ హుజూరాబాద్ మండల కన్వీనర్ కదిరే రమేష్ మాట్లాడుతూ.. హమాలీ కార్మికులు ఏళ్ల తరబడి ఎగుమతులు, దిగుమతుల పనుల్లో శ్రమిస్తున్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు హమాలీ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. హమాలీ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి గుర్తింపు కార్డులు ప్రభుత్వం నేరుగా జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు అందించి ఉచిత వైద్య సేవలు కల్పించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులందరికీ నెలకు రూ. 6 వేల పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు లేని హమాలీ కార్మికులకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన హమాలీ కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి సామాజిక భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హమాలీ సంఘం ఉపాధ్యక్షులు రాచపల్లి సారయ్య, రాచపల్లి శంకర్, కొడిమెల వెంకటేష్, మోర్ మహేష్, రాచపల్లి లింగయ్య, కనకం రాజు, ప్రభాకర్, శ్రవణ్‌కుమార్, ప్రభు, శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు




## పర్యావరణహిత విగ్రహాలనే వాడదాం!

**కొడిమాల శ్రీనివాసరావు**

**మట్టెవాడ, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):** రానున్న గణేష్ నవరాత్రులు, శరన్నవరాత్రుల సందర్భంగా మట్టి విగ్రహాలనే వాడి పర్యావరణాన్ని కాపాడాలని యూత్ ఫర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొడిమాల శ్రీనివాసరావు కోరారు. గురువారం "మట్టి విగ్రహాలనే వాడదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో యువతకు జిడబ్ల్యూఎంసి దగ్గరలోని స్థానిక మట్టి విగ్రహాల తయారీ కేంద్రంలో యూత్ లీడర్లకు మట్టి విగ్రహాల ప్రాధాన్యత, పిఓపి యొక్క దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వరంగల్ మహానగరంలో దాదాపు 8 నుండి పదివేల పిఓపి విగ్రహాలను నెలకొల్పుతున్నారని అలాగే వెయ్యి నుండి రెండు వేల వరకు మట్టి విగ్రహాలను వినియోగిస్తున్నారని ఈ పదివేల విగ్రహాలను స్థానికంగా ఉన్న జలాశయంలలో నిమజ్జనం చేస్తారు, విగ్రహాల తయారీలో వాడే పిఓపి, రసాయన (కృత్రిమ )రంగులను వాడటం వల్ల జల, భూమి, పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. మట్టి విగ్రహాల తయారీ దారులకు ప్రభుత్వం, స్థానిక సంస్థలు తగిన ప్రోత్సాహం, ఇతర సబ్సిడీలు ఇచ్చి వారిని ప్రోత్సహించినట్లయితే ఎక్కువ మట్టి విగ్రహాలు తయారు చేసి పర్యావరణ హితుల వుతారని శ్రీనివాస రావు అన్నారు. కార్యక్రమంలో యూత్ ఫోర్ సొసైటీ ఆర్గనైజర్స్ దేవిశ్రీ ప్రసాద్, సాకేత్, దస్తగిరి, నీరజ్, రుత్విక్ చంద్ర, విష్ణు దత్త, రోహిత్ కుమార్, నాగచైతన్య, సాయి చరణ్, రామ్ చరణ్, మణిదీప్, నవీన్, కనకం రవి, టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం మహా దానం

**సమాజానికి దిక్సూచిగా నిలిచిన వెంకటేశ్వర్లుని సత్కరించిన గంట, ఎర్రబెల్లి**




**మట్టెవాడ, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 39వ డివిజన్‌కు చెందిన ఇల్లందుల వెంకటేశ్వర్లు సమాజానికి ఆదర్శంగా నిలిచారు. తన మరణానంతరం దేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందచేసేందుకు ఆయన తీసుకున్న నిర్ణయం అత్యంత హర్షణీయమని బిజెపి నాయకులు గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావులు కొనియాడారు. వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాదాసు రాజు ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లందుల వెంకటేశ్వర్లును గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించిన తర్వాత కూడా మరొకరికి జీవం పోసే అవయవ దానం, వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడే దేహ దానం అత్యంత పవిత్రమైనవని అన్నారు. వెంకటేశ్వర్లు తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారన్నారు. సమాజహితం కోసం ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలని గంట, ఎర్రబెల్లి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జీలకర్ర వీరస్వామి, దండు చక్రపాణి, ఇనుముల అజయ్, సగరపు వీరస్వామి, దామెర సదానందం, మాదాసు శ్యామ్, కట్కూరి మణికంఠ, చింత అశోక్, ఎండి.గౌస్ పాషా పాల్గొన్నారు.

## త్రిశూల శివలింగ ప్రతిష్టాపనకు శంకుస్థాపన



**కేసముద్రం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ ధర్మశాస్త్ర ఆలయంలో త్రిశూల శివలింగ ప్రతిష్టాపన చేయుటకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శివలింగ ప్రతిష్టాపనలో భాగంగా స్వామివారి వాహనమైన నందీశ్వరుని శిలా విగ్రహానికి దాతగా జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, లక్ష్మి దంపతులు 33,300 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ బాధ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాత దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే త్రిశూల శివలింగ ప్రతిష్టాపన, నందీశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆర్టిఏ సభ్యుడు రావుల మురళి, ఆలయ కమిటీ బాధ్యులు పోలేపల్లి యాకుబ్ రెడ్డి, ఓలం చంద్రుడు, బోగోజు నాగేశ్వర చారి, కూరెల్లి సతీష్, ఏల్లగౌడ్, రుద్ర శ్రీకాంత్, కోయగురు యాకుబ్ రెడ్డి, కొత్తపెల్లి శేఖర్, శ్రీరామ్ కిరణ్, శ్రీరామ్ చంద్రన్, తంగళ్ళపల్లి భాస్కర్, బండారు విజేందర్, రుద్ర సురేందర్ పాల్గొన్నారు.

## వైభవంగా 15వ సందల్, ఉర్సు ఉత్సవాలు



**కేసముద్రం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** హజ్రత్ మాజీ సయ్యద సకీన ఖాతూన్(రహ) 15వ గంధం, ఉర్సు ఉత్సవాలు బుధవారం 12న కేసముద్రం మున్సిపాలిటీ జమలా పురంలోని దర్గాలో అంగరంగ వైభవంగా జరిగాయి. సందల్ మహోత్సవం, ఉర్సు ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు జరిపి, దర్గాలో మొక్కులు చెల్లించుకున్నారని దర్గా పీఠాధిపతి హజ్రత్ మొహమ్మద్ ఖ్వాజా నసీరుద్దీన్ అలీ హసన్ చిష్తీ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం మాత సకీన ఖాతూన్, హసన్ బాబా మజార్లకు సూఫీమత గురువు ఖ్వాజా నసీరుద్దీన్ చిష్తీ చేతుల మీదుగా గంధంతో లేపనం, పూల చాదర్ల సమర్పణ జరిగింది. అనంతరం సలాములు పాడుట, తహలీలే ఫాతిహా, ఖురాన్ తిలావత్ నిర్వహించారు. లోక కళ్యాణం కోసం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక దువా కార్యక్రమాలు చేశారు. ఉత్సవాల్లో సూఫీమత శిష్యులు మొయినుద్దీన్, వజీర్, యాకుబ్, జానీమియా, గౌస్, సలీం, బాబా, ఖాజాపాషా, అఫ్సర్, ఫయాజ్, బియ్యబాని, నవాబ్, సర్వర్, అఫ్జల్, ఫహీం, నమ్ము, షబ్బీర్, నరసింహారావు, కొంరెల్లి, రంజాన్ ఖాన్, షరీఫ్, తాజ్, నసీర్ లష్కర్, అంకుష్, సాయిబాబా, రవి, ఇమామ్, నసీర్ భూపాలపల్లి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణమే స్పందించాలి

**ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు**



**మట్టెవాడ, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):** ప్రజా సమస్యల పట్ల అధికారులు తక్షణమే స్పందించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్.నాగరాజు సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్‌లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారంపై గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. బల్దియా కమిషనర్ టి.వెంకన్నతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు సమావేశంలో పాల్గొని డివిజన్‌లోని సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శానిటేషన్, ఇంజినీరింగ్, శ్మశాన వాటికలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, విద్యుత్ తదితర సమస్యలను ఎమ్మెల్యే, కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు మాట్లాడుతూ నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నగరంలో సమగ్ర భూగర్భ డ్రైనేజీ (యూజిడి) వ్యవస్థ ఏర్పాటుకు ముఖ్యమంత్రి పెద్దఎత్తున నిధులు కేటాయించారని, అందులో సింహభాగం తన నియోజకవర్గానికి, ముఖ్యంగా 14వ డివిజన్‌కు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కబ్జాల నియంత్రణకు చర్యలు చేపట్టామని తెలిపారు. తన నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో విలీన గ్రామాలు ఉన్నాయని, మడికొండ, హసన్‌పర్తి, మామునూరు ప్రాంతాల్లో పేద, సామాన్య ప్రజలు అధికంగా నివసిస్తున్నారని తెలిపారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో ఇళ్లలోకి మురుగునీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు. బల్దియా కమిషనర్ టి.వెంకన్న మాట్లాడుతూ 14వ డివిజన్‌లో గుర్తించిన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్‌లో ఇంజినీరింగ్‌కు సంబంధించి 62 పనులు మంజూరు కాగా, 39 పనులు పూర్తయ్యాయని, 8 పనులు పురోగతిలో ఉన్నాయని, మరో 8 పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. మిగిలిన పనులు అగ్రిమెంట్ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు గోపాల్‌రావు, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంతోష్‌బాబు, ఏసీపీ ఖలీల్, డీఈలు, ఏఈలు, స్థానిక డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలి!

**అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన బల్దియా కమిషనర్**



**మట్టెవాడ, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ):** నగర పరిధిలోని కమర్షియల్ భవనాల యాజమాన్యాలు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్య తనిస్తూ, భవనాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలను నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. గురువారం హన్మకొండ పరిధిలో ఫైర్ సేఫ్టీ నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) జారీకి సంబంధించి ఎర్రగట్టుగుట్ట వద్ద ఉన్న షైన్ పాఠశాలతో పాటు భీమారంలోని ఎస్‌ఎస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ పరికరాలను కమిషనర్ పరిశీలించారు. అగ్ని ప్రమాదాల సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా పరికరాలు అందుబాటులో ఉన్నాయా, అవి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేశారా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరికరాల ఏర్పాటు, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసి, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా ఫైర్ అధికారి శంకర్ లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, డిప్యూటీ ఇంజనీర్ రంగారావు, స్టేషన్ ఫైర్ అధికారి రాజేశ్వర్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్లు మురళీకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు నామినేటెడ్ పోస్టులలో సముచిత స్థానం కల్పించాలి



**కేసముద్రం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పోస్టుల భర్తీలో సముచిత స్థానం కల్పించాలని ఉద్యమకారులు కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ప్రజా సంబంధాల అధికారి తలకంటి జగదీశ్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం 15 సంవత్సరాలు కష్టపడి పని చేశామని తెలిపారు. కేసముద్రం మండలంలో అనేక ఉద్యమాలు చేసి ప్రజలను తెలంగాణ ఉద్యమవైపు నడిపించామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉద్యమకారులకు సహాయం చేస్తామని హామీ ఇవ్వడంతో అనేక మంది ఉద్యమకారులు ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశామని గుర్తు చేశారు. సంపాదించవలసిన సమయంలో సంపాదించకుండా, చదువుకునే వయసులో చదువుకోకుండా, ఉద్యోగాల కోసం ప్రయత్నం చేయకుండా కేవలం తెలంగాణ కోసం మా శక్తి శ్రమ ధారపోశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసి సభ్యులు గులోత్ దస్రూ నాయక్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ తెలంగాణ విద్యార్థి యువజన జెఏసి పూర్వ అధ్యక్షులు దండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నాయకుల నిరసన

**నర్సంపేట, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** పట్టణ నడిబోడ్డులో ఉన్న రెవెన్యూ ఆఫీస్ స్థానంలో వెంటనే నూతన భవనాన్ని నిర్మించి కార్యాలయాన్ని తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ ఆఫీస్ తహసీల్దార్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న పాత రెవిన్యూ భవనం కూలిపోయే స్థితికి చేరడంతో, సంవత్సరం క్రితం దానిని పట్టణంలోని గ్రేన్ మార్కెట్‌లోకి మార్చారు. దీంతో కుల, ఆదాయ, ఇతర సర్టిఫికెట్లు ఇతర పనుల కోసం ప్రజలు సుమారు 2 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. దీంతోపాటు సరైన రవాణా సౌకర్యం లేక వృద్ధులు, దివ్యాంగులు ఆఫీసుకు వెళ్లడానికి తీవ్ర ఆయాసానికి, ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం దూరంగా మారడంతో ఇప్పటికీ చాలామందికి రెవిన్యూ ఆఫీస్ ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి మన్ కీ బాత్ కార్యదర్శి కొంపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు..

## సీతారామ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి

**నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ..**

**ఖమ్మం, ఆగష్టు 13 (పీపుల్స్ డైరీ) :** సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలు, ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల కోరారు.


# నర్సంపేటలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ

**ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తిని చాటుదాం : డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**




**నర్సంపేట, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఈరోజు మనం ఇక్కడ కలవడానికి కారణం ఒకటే... మన త్రివర్ణ పతాకం! ఈ జెండా కేవలం 3 రంగుల గుడ్డ కాదు. ఇందులో భగత్ సింగ్ త్యాగం ఉంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటం ఉంది. స్వామి వివేకానంద స్ఫూర్తి ఉంది. ఈ జెండా కోసం లక్షల మంది ప్రాణాల త్యాగ ఫలితమే అని అన్నారు. ఇది బిజెపి కార్యక్రమం కాదు. ఇది 140 కోట్ల భారతీయుల కార్యక్రమం. కులం, మతం పక్కనపెట్టి ప్రతి ఇంటికి జెండా చేర్చే బాధ్యత మనదే. విద్యార్థులు చదువుతో పాటు దేశాన్ని కూడా ప్రేమించాలి. సరిహద్దులో మన సైనికులు మన కోసం కాపలా కాస్తున్నారు. వారికి రుణం తీర్చుకోవడానికి ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేద్దాం – దేశభక్తిని చాటుదాం" అని పిలుపునిచ్చారు. నర్సంపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే నెంబర్ 1 గా నిలవాలని"బి ఆకాంక్షించారు. ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై గర్వంగా జాతీయ జెండా ఎగరవేసి ఫోటో తీసి ఆర్ గెర్ తిరంగా అని సోషల్ మీడియాలో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వాల మోడల్ స్కూల్‌లో ఘనంగా మాక్ పోలింగ్



**కేసముద్రం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కల్వాల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ పరిమిన్ నవీన్‌లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాజరై తన ఓటు హక్కును వినియోగించుకు న్నారు. విద్యార్థులను ఉద్దేశించి గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది రహస్యం అని, రాజకీయ నాయకులకు ఎన్నికలు ఎలా ఉంటాయో ఈరోజు మీరు గమనించి ఉంటారని అన్నారు. విద్యార్థి దశలోనే ఓటు విలువ మీకు తెలిసి ఉంటుందని, ఓటు ఎలా వేయాలి, మంచి నాయకుడిని ఎలా ఎన్నుకోవాలి అనేది తెలుసుకుంటే స్కూల్లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించుకోవచ్చని సూచించారు. కార్యక్రమం అనంతరం గంట సంజీవరెడ్డి హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ మాక్ పోలింగ్ లో హెడ్ బాయ్ గా వినయ్ హెడ్ గర్ల్‌గా ఉషశ్రీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుజాత రామచంద్ర ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు పిచ్చయ్య, గండి శ్రీదేవి శ్రీనివాస్ ఉపాధ్యాయులు యాకయ్య, శ్వేత, విజయ కుమారి, పూర్ణ, వీరబాబు, రమేష్, సోమయ్య, నరసయ్య, ఫిలిప్, చంద్రశేఖర్, చంద్రమోహన్ ఫిజికల్ డైరెక్టర్ లలిత హెల్త్ కేర్ ప్రవళిక, అరుణ భాయ్ కంప్యూటర్ ఆపరేటర్ రమ్య, వేద ప్రకాష్, కృష్ణ పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం అర్ధరాత్రి తవ్వకాలు!

**గణపురం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి మాధవరావుపల్లి కాలనీలో బుధవారం అర్ధరాత్రి జరిగిన అనుమానాస్పద తవ్వకాలు కలకలం రేపాయి. ఓ దుకాణం వెనుక కొందరు వ్యక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ లోతుగా గోతులు తవ్వుతున్న విషయం స్థానికుల దృష్టికి వచ్చింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల వివరాల ప్రకారం... మాధవరావు పల్లికి చెందిన జిట్టబోయిన సాంబయ్యకు చెందిన పాన్, కిరాణా దుకాణాన్ని అదే కాలనీకి చెందిన చక్రపాణి గత మూడేళ్లుగా లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నాడు. బుధవారం రాత్రి గోదావరిఖని నుంచి కొంత మంది వ్యక్తులను రప్పించి దుకాణం వెనుక భాగంలో తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు తెలిపారు. అక్కడి నుంచి వింత శబ్దాలు వినిపించడంతో అనుమానం వచ్చిన కాలనీవాసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా.. కొబ్బరికాయలు, నిమ్మకాయలు, కోడిగుడ్లు, తెల్ల



- మాధవరావుపల్లి కాలనీలో అనుమానాస్పద ఘటన
- కొబ్బరికాయలు.. నిమ్మకాయలు.. కోడిగుడ్లతో పూజలు
- గోదావరిఖని నుంచి వ్యక్తుల రాక
- దుకాణం వెనుక లోతుగా గోయ్యి తవ్వకం
- నిలదీయగా పొంతనలేని సమాధానం
- పోలీసులకు స్థల యజమాని, స్థానికుల ఫిర్యాదు

ఆవాలతో పూజ లు నిర్వహిస్తూ లోతుగా గోయ్యి తవ్వుతున్నట్లు గుర్తించారు. దీంతో చక్రపాణిని స్థానికులు నిలదీశారు. మద్యం బాటిళ్లు దాచిపెట్టేందుకే గోయ్యి తీస్తున్నానని అతడు చెప్పడంతో స్థానికులకు అనుమానం మరింత బలపడింది. దీంతో స్థానికులు, స్థలం యజమాని జిట్టబోయిన సాంబయ్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. తవ్వకాలకు అసలు కారణమేంటి? ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. గుప్తనిధుల కోసమే తవ్వకాలు జరిగాయా అనే విషయం పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.



## విద్యార్థుల్లో వెల్లివిరిసిన దేశభక్తి

**చిట్యాల, ఆగస్టు13 (పీపుల్స్ డైరీ) :** ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టేకుమట్ల మండల కేంద్రంలో తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని బీజేపీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తి వెల్లి విరిసింది. టేకుమట్ల హై స్కూల్ నుండి టేకుమట్ల బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు వందేమాతరం ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. వివిధ దేశభక్తి జాతీయతను ప్రతిబింబించే వేషధారణల్లో విద్యార్థులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. త్రివర్ణ పతాకాన్ని చేతబూని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, ఉత్సాహం ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతదేశం పట్ల తమకున్న గౌరవాన్ని జాతీయ పతాకంపై ఉన్న అభిమానాన్ని విద్యార్థులు ఘనంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు విద్యార్థుల శక్తి ప్రతిభ క్రమశిక్షణ దేశభక్తితోనే భారతదేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి జాతీయ భావాలు పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశభక్తిని చాటుతూ విద్యార్థులు నిర్వహించిన తిరంగా ర్యాలీ టేకుమట్ల మండలంలో జాతీయ స్ఫూర్తిని నింపింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బండారు సమ్మయ్య బీజేవైఎం జిల్లా నాయకులు పంజాల కుమార్ గౌడ్ మండల నాయకులు చాటగోల్ల తిరుపతి మేకల వీర రెడ్డి దేశెట్టి మహేందర్ దొమ్మటి రవీందర్ దేశెట్టి లక్ష్మయ్య వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత భీమాతో చేయూతనిచ్చిన ప్రభుత్వం



**శాయంపేట, ఆగస్టు 13,(పీపుల్స్ డైరీ) :** శాయంపేట మండల కేంద్రానికి చెందిన బాసని సాంబయ్య అను చేనేత కార్మికుడు గత కొద్ది నెలల క్రితం అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అందించే చేనేత భీమా పథకంలో భాగంగా అతని కుటుంబానికి రూ. 5,00,000 లను తన భార్య బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. దీనితో మృతుని భార్య బాసని సునీత రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ,జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులకు, తెలంగాణ మినిమం వేజేస్ బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్ ,శాయంపేట చేనేత సహకార సంఘ పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డీపీఓ



**చిట్యాల, ఆగస్టు13 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) శ్రీలత గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి కార్యాలయ నిర్వహణ రికార్డుల భద్రత శానిటేషన్ గురించి ఆమె పలు సూచనలు చేశారు. పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ వార్డు మెంబర్ తౌటం నవీన్ గ్రామపంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత రైతుకు న్యాయం చేయాలి



**చిట్యాల, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్ష చేస్తున్న మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన బాధిత రైతు అబెంగుల రాజయ్య కు న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబ రేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. దీక్ష చేస్తున్న రాజయ్య కుటుంబాన్ని వారు సందర్శించి మద్దతు ప్రకటించారు. జిల్లా రెవెన్యూ ఉన్నత అధికారులు మండల అధికారులు తక్షణమే స్పందించి ఈ కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



**గణపురం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని గొల్లపల్లి క్రాస్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఓసి-3 లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న ఎర్రం దిలీప్ ఫస్ట్ షిఫ్ట్ డ్యూటీ ముగించుకుని తన బైక్‌పై ఇంటికి వెళు న్న క్రమంలో హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్ధాపురం గ్రామానికి చెందిన చిల్లా అనిల్ అనే వ్యక్తి పెద్దాపురం వైపు వేగంగా వెళ్తూ.. గొల్లపల్లి క్రాస్ సమీపంలో దిలీప్ ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో దిలీప్ బైక్ పైనుంచి కిందపడిపోవడంతో ఆయన కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే డయల్ 112 ఫోన్ చేయగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన దిలీప్‌ను 108 వాహనంలో భూపాలపల్లి లోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**మొగుళ్లపల్లి, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** మండలంలో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ తెలిపారు. ఘటనకు సంబంధించి. పరకాల నుండి మొగుళ్ళపల్లికి ఎండు గంజాయిని విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో. మొగుళ్ళపల్లి ఎస్సై ముప్పు సురేష్. హుటాహుటిన పోలీస్ సిబ్బందితో కలసి మొగులపల్లి గ్రామ శివారులోని లక్ష్మీ సాయి గార్డెన్ వద్ద నిఘా ఏర్పాటు చేయగా. మొగుళ్ళపల్లి వైపుగా వస్తు ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా ఉన్న హనుమకొండ జిల్లా, నడికూడ మండలం, నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు సిద్దు ను తనిఖీ చేయగా తన ద్విచక్ర వాహనం ఏపీ 36 -- ఆర్. 3656 హీరో హోండా వాహనంలోని పెట్రోల్ ట్యాంక్ కవర్లో దాచి ఉంచిన తెల్లని ప్లాస్టిక్ కవర్ను ఎస్సై తనిఖీ చేయగా అందులో ఐదు వందల ముప్పై రెండు గ్రాముల ఎండు గంజాయి ఉండగా. గంజాయితోపాటు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్న భూపాలపల్లి, మొగుళ్ల పల్లి పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని




విచారించగా మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు చెందిన సంజయ్ వద్ద గంజాయి కొనుగోలు చేసి. అధిక ధరకు విక్రయించేందుకు వివిధ ప్రాంతాలకు గంజాయిని తరలిస్తున్నట్లు నిందితుడు వెల్లడించగా నిందితునిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన మరో నిందితున్ని పట్టుకునేందుకు పోలీసులు చర్యలు కొనసాగిస్తున్నారని చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు.

## చెన్నూరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ముగింపు వేడుకలు




**చెన్నూర్, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** చెన్నూరు పట్టణంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (గూ+గూ) ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ముగింపు వేడుకలు శుక్రవారం,అత్యంత వైభవంగా, ఆదివాసీల సాంస్కృతిక ప్రదర్శనలు మరియు భారీ ర్యాలీతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్, జిల్లా నాయకులు భాగాల రాజన్న, ఎర్మ పున్నం, పొలం రాజేందర్ మరియు మల్లేశ్వరి లు మాట్లాడుతూ..వంద శాతం ఆదివాసీలు నివసిస్తున్న నాన్-ఏజెన్సీ గ్రామాలను తక్షణమే షెడ్యూల్డ్ జాబితాలోకి మార్చాలని, సాగు చేసుకుంటున్న ప్రతి పోడు భూమికి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పోడు రైతులు మరియు దసలీ రైతులపై అటవీ శాఖ అధికారుల వేధింపుల ను అరికట్టాలని, మూతపడిన పరిశ్రమలను తెరిచి జీవనోపాధి కల్పించడంతో పాటు ఆదివాసీ గ్రామాలకు రోడ్డు వసతులు, యువతకు ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రజా సంఘాల నాయకులు ఆశయ్య, ఉమారాణి, చందు, మహేష్, మోహన్, సిడం రమేష్, తలండి ముత్తయ్య, సిడం సమ్మక్క తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడతామని ఆదివాసీలు స్పష్టం చేశారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా అనిల్



**చిట్యాల, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల నూతన అధ్యక్షుడు గా మండల కేంద్రానికి చెందిన దబ్బేట అనిల్ ను నియమించినట్లు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా నా మీద నమ్మకంతో నాకు ఈ గొప్ప అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. జిల్లా మండల గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో పార్టీని మండలంలో బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

## గణపురం కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా భాస్కరరావు



**గణపురం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ గణపురం మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి భాస్కరరావు నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొట్టు కరుణాకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లే బాధ్యతను భాస్కరరావుకు అప్పగించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచించింది. తాళ్లపల్లి భాస్కరరావు నియామకంతో గణపురం మండల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత గుండె పరీక్షలను ఉపయోగించుకోవాలి

### గ్రీన్‌స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి



**నర్సంపేట, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** గ్రీన్‌స్టార్ హాస్పిటల్ ఏర్పాటు చేసి సంవత్సరం కాలం అవుతున్న సందర్భంగా శుక్రవారం యశోద సోమాజిగూడ హైదరాబాద్ వారి సహకారంతో గ్రీన్ స్టార్ హాస్పిటల్‌లో ఉచిత కార్డియా క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మారుతున్న జీవన శైలిలో ఆహారపు అలవాట్లు మారటం వల్ల షుగర్, బీపీలు చిన్న వయసులో నూ వస్తున్నాయని అవి మొదటి లోనే గుర్తించి సరైన చికిత్స చేయించు కోనట్లయితే గుండె మీద ప్రభావం చూపెట్టి గుండెపోటు రావడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని కావున బిపి షుగర్ వచ్చిన వారు తో పాటు ఇతరులు కూడా కొలెస్ట్రాల్ గుండె పరీక్ష చేయించుకోవాలన్నారు.

## పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న వారిపై పెట్టీ కేసులు

### ఎస్ఐ పోచంపల్లి సతీష్

**చిట్యాల, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** పాఠశాల ప్రాంగణాల సమీపంలో మరియు విద్యాసంస్థల పరిధిలో పొగాకు ఉత్పత్తులు గుట్కాలు విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చిట్యాల సబ్-ఇన్స్పెక్టర్ పోచంపల్లి సతీష్ తెలిపారు. భూపాలపల్లి నార్కోటిక్స్ విభాగానికి చెందిన సిబ్బంది మరియు డాగ్ స్క్వాడ్‌తో కలిసి చిట్యాల పోలీసులు గురువారం నైనపాక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో అనగా 100 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాలపై ఉమ్మడిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులు మరియు గుట్కా/పాన్ మసాలా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి వారిపై పెట్టీ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### కేసు నమోదు చేయబడిన వ్యక్తుల వివరాలు

నైన్పాక గ్రామానికి చెందిన నూక రాజు కాసుపాడ సమ్మయ్య అనే ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. వారి నుండి స్వాధీనం చేసుకున్న నిషేధిత ఉత్పత్తులు రత్న ప్యాకెట్ 50 గ్రాములు పాన్ బహార్ 30 పౌచ్‌లు ఉన్నాయి. ?ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ విద్యాసంస్థలు పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పొగాకు గుట్కా ఉత్పత్తులు విక్రయించకూడదని చట్టం స్పష్టంగా చెబుతోందని గుర్తుచేశారు. చిన్న పిల్లలు మరియు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు. ఎవరైనా పాఠశాలల సమీపంలో చట్టవిరుద్ధంగా గుట్కా పాన్ మసాలా మరియు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



## రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలో చల్లగరిగ రెవెన్యూ గ్రామ పరిధిలోని గ్రామాలు తిరుమలాపూర్ పరిధిలోని గ్రామాలు అలాగే చిట్యాల హెడ్‌క్వార్టర్ రెవెన్యూ గ్రామాలకు సంబంధించిన గ్రామసభలు గురువారం చల్లగరిగ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో చిట్యాల రైతు వేదికలో నిర్వహించారు. ఈ గ్రామసభలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ భూ సర్వే ద్వారా గ్రామాల్లోని రైతుల భూముల సరిహద్దులతో పాటు గ్రామ సరిహద్దులను కూడా స్పష్టంగా గుర్తించి పట్టా భూములు ప్రభుత్వ రెవెన్యూ భూములు అటవీ భూములను శాస్త్రీయంగా కొలతలు వేసి హద్దులు నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. భూ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ప్రతి అర్హత కలిగిన రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. పట్టాదారు పాస్‌బుక్ ద్వారా రైతులకు రైతుబంధు రైతుబీమా పంట రుణాలు పొందడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు ఇతర కొనుగోలు మరియు పండించిన పంటను ప్రభుత్వ



కొనుగోలు కేంద్రాల్లో సులభంగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఏడి. సర్వే అధికారి ఎంపీడీవో తహసీల్దార్ గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులు చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి, విక్రయదారులు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటూనే, వినియోగదారులకు సరఫరా మార్గాలను అడ్డుకోవడం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. నేర సమీక్షా సమావేశం గురువారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... సమాజంలో డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టి బాధితులను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయడం చాలా ముఖ్యమని అన్నారు. పాఠశాలలు, కాలేజీలలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాల అతిగా వాడకం వల్ల పిల్లలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని, ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్, ఫేస్‌బుక్, గేమింగ్ యాప్‌ల ద్వారా నేరగాళ్లు మైనర్ పిల్లలతో స్నేహం చేస్తున్నారని, పిల్లలను ప్రేమ పేరుతో నమ్మించి, లోబరుచుకుని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వ్యక్తిగత ఫోటోలు సేకరించి వాటిని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనివల్ల పోక్సో కేసు ఫిర్యాదులు సైతం పెరుగుతున్నాయని అన్నారు. పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని, వాహనదారులు వేగ పరిమితులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘా, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా దొంగతనాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు వసుందర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, సారంగపాణి, నరసింహరావు, మహేష్, సాంబరాజు, సత్యనారాయణ, సర్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషియన్‌కు తీవ్ర గాయాలు

## తిమ్మారావుపేటలో సబ్‌స్టేషన్ ముట్టడి - ప్రధాన రహదారిపై ధర్నా



**ఏన్కూర్, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** లైన్ క్లియరెన్స్ ఇచ్చినా క్షేత్రస్థాయి పరిశీలన కొరవడటం, అధికారుల నిర్లక్ష్యం కలసి ఓ ఎలక్ట్రిషియన్ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టాయి. ఏన్కూరు మండలం, తిమ్మారావుపేటలో వీధిదీపాలు అమర్చేందుకు నియమానుసారం ఎల్సీ తీసుకున్న బానోత్ మోహన్ అనే ఎలక్ట్రిషియన్ విద్యుత్ షాక్‌కు గురై స్తంభంపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు, ప్రజాప్రతినిధులు ఆగ్రహంతో రోడ్డెక్కారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సబ్‌స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై గంటపాటు ధర్నా నిర్వహించడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రబోడు తండాకు చెందిన మోహన్, విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని నిర్ధారించుకున్న తర్వాతే స్తంభం పైకి ఎక్కారు. అయితే పని జరుగుతుండగానే ఒక్కసారిగా విద్యుత్ ప్రసారం కావడంతో షాక్‌కు గురై కిందపడిపోయారు. గ్రామస్తులు ఆయనను వెంటనే చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆగ్రహించిన చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు, ప్రజలు సబ్‌స్టేషన్ వద్దకు చేరుకోగా అధికారులెవరూ అందుబాటులో లేకపోవడం ఉద్రిక్తతకు దారితీసింది. అనంతరం సంఘటనా స్థలానికి చేరుకున్న డిఈ రమేష్, ఏడీఈ యాసీన్‌లు మాట్లాడుతూ, తిమ్మారావుపేట ఫీడర్‌కు ఎల్సీ ఇచ్చిన మాట వాస్తవమేనని, అయితే అదే స్తంభాలపై రాజాలింగాల ఫీడర్ వైర్లు కూడా ఉండటాన్ని గమనించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని వివరణ ఇచ్చారు. అధికారుల వివరణపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఫోన్ల ద్వారా విధులు నిర్వహిస్తూ, భౌతిక తనిఖీలు చేయకపోవడం వల్లే గతంలో పొరల సత్యం, దాసరి రామకృష్ణ, రాంబాబు వంటి వారు కూడా ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో లైన్‌మెన్ లేదా ఏఈల పర్యవేక్షణ లేకుండా, ఎర్తింగ్ ప్రాసెస్ చేయకుండా పనులు చేయించడం వ్యవస్థాగత లోపమేనని ఆరోపించారు. ప్రమాదకరంగా మారిన ఆన్‌లైన్ ఎల్సీ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మోహన్ కుటుంబానికి విద్యుత్ సంస్థ పరంగా తగిన నష్టపరిహారం అందించాలని, వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలని బాధిత కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు పట్టుబట్టారు. అధికారులు రాతపూర్వక హామీ ఇస్తేనే శాంతిస్తామని స్పష్టం చేయడంతో, పోలీసులు స్థానికులతో చర్చించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

## ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ హెచ్చరిక



**ఏన్కూర్, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) ప్రతినిధులు హెచ్చరించారు. ఈ మేరకు డిమాండ్ల సాధన కోసం యుఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మొదటి దశలో భాగంగా ఈనెల 7న అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రెండవ దశలో భాగంగా గురువారం ఏన్కూరు మండల తహసిల్దార్ శేషగిరిరావు ద్వారా ముఖ్యమంత్రికి మెమోరండం అందజేశారు. అనంతరం యుఎస్పీసీ నాయకులు డిఎస్. నాగేశ్వరరావు, వెంకటప్పయ్య, హతీరామ్ మాట్లాడుతూ పిఆర్ సీ గడువు ముగిసి మూడేళ్లయినా అమలు చేయడం లేదని,గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరు డీఏలు పెండింగ్ ఉన్నాయని, ఉపాధ్యాయ, ఉద్యోగుల పెన్షనర్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం లేదని,హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయడం లేదని, అశాస్త్రీయంగా ఉన్న 25 జీవో ను సవరించాలని, పర్యవేక్షణ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పరిష్కారం కాకుంటే ఈనెల 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాదులో మహాధర్న నిర్వహించనున్నామని,అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో... అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని తెలిపారు. యుఎస్పీసీ జిల్లా, మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు బి. రామ్ చంద్,మూడ్ పుల్లయ్య, నరసయ్య ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మ,జి.నాగరాజు నాయకులు రాఘవరావు, శంకర్రావు, శ్రీదేవి, నరసింహారావు,శ్యాం కుమార్, బి.సింగ్య, వెంకటరమణ, శారదాబాయి, బి.రవి,బోడ సక్రాం, గోపాల్, శ్రీకాంత్, నరసింహారావు, శివ, దేవి, రాజేశ్వరి, శ్రీనివాస్, కారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల అరుదైన రికార్డు

## ఇప్పటి వరకు 21సార్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జండా ఆవిష్కరణ



**ఖమ్మం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో అరుదైన రికార్డు ఒకటి ఇప్పుడు తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరిట లిఖితం కానుంది. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన అరుదైన రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో దేశంలో రాజకీయాల్లో పార్టీలు మారతాయి... ప్రభుత్వాలు మారతాయి... కానీ ఒక నేత పట్ల ప్రజావిశ్వాసం మాత్రం చెక్కుచెదర లేదు! తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విషయంలో ఇది అక్షర సత్యం. ఈ నేపథ్యంలోనే స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణ చేసే గౌరవం వరుసగా ఆయనకే దక్కుతూ వస్తోంది. ఇప్పటికే 20సార్లు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న తుమ్మల, ఈనెల 15న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 21వసారి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఇదొక సరికొత్త ఘట్టంగా నిలవనుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేయడం ప్రతి నేతకూ లభించే గౌరవం. అలాంటి అరుదైన అవకాశం తుమ్మలకు ఏకంగా 20 సార్లు దక్కడం, ఈనెల 15న 21వ సారి దక్కనుండటం విశేషం.

### రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం...

పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధిగా తన స్థానాన్ని పదిలంగా నిలుపుకుంటూ వస్తున్న తుమ్మల నాగేశ్వరరావు రికార్డు, ఉమ్మడి రాష్ట్ర రాజకీయ చరిత్రలో అరుదైనదిగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. నలుగురు ముఖ్యమంత్రుల పాలనా కాలాల్లో ప్రభుత్వం తరపున జాతీయ పతాకావిష్కరణ చేసిన అనుభవం చాలా తక్కువ మంది నేతలకు మాత్రమే దక్కుతుంది.

# రాష్ట్ర రహదారులకు జాతీయ హోదా పురోగతి తెలపండి?



**ఖమ్మం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణలోని వివిధ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందుతున్నాయని కేంద్ర రహదారులు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. లోక్ సభ వర్షాకాల సమావేశాల్లో భాగంగా గురువారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# పత్తి పంటను పరిశీలించిన ఏఓ



**ఏన్కూరు ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** ఆరికాయలపాడు గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి పలు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం పంటల్లో తామర పురుగులు, పచ్చదోమ ఉనికిని గమనించినట్లు తెలిపారు. వీటి నివారణకు రైతులు వేపనూనె 5 మి.లీ., ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లీటరు నీటికి కలిపి వీటిలో ఏదో ఒక మందును మాత్రమే పిచికారీ చేసుకోవాలని సూచించారు. బెట్ట పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పొలాల్లో తేమను నిలుపుకునేందుకు అంతరకృషి ఎక్కువగా చేపట్టాలని వ్యవసాయ అధికారి సూచించారు. పెసర విత్తనాలు అవసరమైన రైతులు తమ సమీపంలోని రైతు వేదికలను సంప్రదించి, అక్కడి వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. పంటల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# వాత్సల్య హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి

## డాక్టర్ నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలి - బాలిక తల్లిదండ్రులకు న్యాయం చేయండి



**ఖమ్మం, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బస్వాపురం గ్రామానికి చెందిన 16 సంవత్సరాల వయస్సు గల చల్లా హేమశ్రీ అనే బాలిక ఈ నెల 9వ తేదీన గ్రామీణ వైద్యుడు, వాత్సల్య ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయింది.. ఈ ఘటనపై సమగ్ర విచారణ దర్యాప్తు చేసి ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకరని కలిసి వినతి పత్రం సమర్పించారు.

# కస్తూరిబా పాఠశాలలో హెచ్‌పివి వ్యాక్సినేషన్



**ఏన్కూర్ ఆగస్ట్ 13 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూర్‌లోని కస్తూరిబా బాలికల పాఠశాలలో గురువారం బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వీ) వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వ్యాక్సిన్ అనేది గర్భాశయం ముఖ ద్వారా క్యాన్సర్, ఇతర జననేంద్రియ క్యాన్సర్లను నివారించడానికి వేసే సురక్షితమైన టీకా అని పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ తెలిపారు. బాలికల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు టీకా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పుణ్యవతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

## ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి డిమాండ్



**గోవిందరావుపేట, ఆగస్టు13 (పీపుల్స్ డైరీ) :** అపరిష్కృతంగా ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పలు మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పలు ఉపాధ్యాయ సంఘాలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేసిన ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పలుమార్లు ధఫలవారీగా నిరసన కార్యక్రమాలను సమస్యల కొరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు, ఉపాధ్యాయుల సమస్యల పట్లప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లుగా ఏ సమస్యలను పరిష్కరించ పోగా కొత్త సమస్యలను సృష్టిస్తుందని వారన్నారు, గత ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కూడా ఆరు డిఏ లు బకాయిలు చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు, రోజుకు రోజుకు నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ ప్రభుత్వం డీఏ పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. ప్రభుత్వానికి చెల్లుబాటు అయిన పాఠశాల సమయంలో నిరంతర శిక్షణలో బోధన యేతర ఆన్లైన్ పనులతో ఉపాధ్యాయులనుతరగతి గది బోధన నుండి దూరం చేస్తున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు నూతనంగా వచ్చిన హెల్త్ కార్డులతో రాష్ట్రంలో ఒక్క ఉపాధ్యాయుడు కూడా భర్తీ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు.

# పాకాలలో నీళ్లున్నా రైతుల పొలాలకు ఎందుకివ్వరు?

## బీఆర్ఎస్ నాయకుల తీవ్ర ఆగ్రహం



**నర్సంపేట, ఆగస్టు 13 (పీపుల్స్ డైరీ) :** పాకాల చెరువులో 18 అడుగుల 9 అంగుళాల నీటిమట్టం ఉన్నా, ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని బిఆర్ఎస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, వేములపల్లి ప్రకాష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చెరువులో సాగుకు సరిపడా నీరు ఉన్నప్పటికీ తూములు తెరవకుండా ప్రభుత్వం ఎందుకు మొండిగా వ్యవహరిస్తోందో రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నీళు న్నాయి... తూములున్నాయి... ఆయకట్టు రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నారు... అయినా నీరు వదలరు. ఇది నిర్లక్ష్యమా? లేక రైతులను ఇబ్బంది పెట్టాలనే ప్రభుత్వ కుట్రా?" అని వారు ప్రశ్నించారు. దేవాదుల మోటార్లు ఆన్ చేస్తే రంగయ్య చెరువు పాకాల చెరువు మత్తడిదునికి పర్వాల్లు తొక్కుతుందని . మోటర్లు ఎందుకు ఆన్ చేయరో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రైతులకు సమాధానం చెప్పాలని మండిపడ్డారు. ఆయకట్టు పరిధిలో రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలు, నీరు అందక ఎండిపోయే దశకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, తక్కువ నీటిమట్టం ఉన్న సమయంలోనూ సాధ్యమైనంత వరకు చివరి ఎకరా వరకు సాగునీరు అందించి పంటలను కాపాడిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తుచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, నాయకులు వల్లేపు శ్రీనివాస్, కోరే సుధాకర్, దాసరి రమేష్, వెంకన్న, బాలకిషన్, వెంకన్న, రమేష్, బాలు నాయక్, నాగరాజు, శ్రీనివాస్ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com